# తరంగాలు

## రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

**94949 23460**



Epaper : WWW.tharangalu.comEpa

ఎడిటర్ : గడ్డం నాగరాజు

జాతీయ దిన పత్రిక

RNI . TELTEL / 2022 / 83463

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

బుధవారం

20 మార్చి 2024

సంపుటి : 01

సంచిక : 292

పేజీలు : 8

వెల రూ.5.00

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna


# హిందూ శక్తిని నాశనం చేసే కుట్ర





-ఇండియా కూటమి తీరుపై మండిపడ్డ మోడీ

-సేలం బిజెపి సభలో కూటమి నేతలపై ఆగ్రహం

తరంగాలు-సేలం

శక్తికి వ్యతిరేకంగా కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను ప్రతిపక్ష ఇండియా కూటమి మొత్తానికి ఆపాదిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తమిళనాడులోని సేలంలో బిజెపి నిర్వహించిన బహిరంగ సభలో ప్రధాని ప్రసంగిస్తూ కాంగ్రెస్‌తోపాటు దాని మిత్రపక్షమైన తమిళనాడులోని అధికార డిఎంకె హిందువులకు చెందిన శక్తిని నాశనం చేయాలని చూస్తున్నాయని, అయితే చివరకు ఆ పార్టీలే నాశనమవుతాయని మండిపడ్డారు. కాంగ్రెస్, డిఎంకె నాణానికి రెండు ముఖాలుగా ఆయన అభివర్ణించారు. ఆ రెండు పార్టీలదీ అవినీతి, వారసత్వ రాజకీయాల చరితని ఆయన ఆరోపించారు. రాహుల్ గాంధీ ఆదివారం ముంబైలో ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ శక్తిపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి. ఈ వ్యాఖ్యలకు ప్రధాని దీటుగా స్పందిస్తూ తన దృష్టిలో ప్రతి తల్లి, కుమార్తె శక్తి రావాలని, వారి భద్రత కోసం -మిగతా 2 లో



## నేడు గవర్నర్‌గా రాధాకృష్ణన్ బాధ్యతలు స్వీకరణ

తరంగాలు- హైదరాబాద్, : తమిళిసై సౌందరరాజన్ రాజీనామా చేయడంతో తెలంగాణకు కొత్త గవర్నర్‌గా ఝార్ఖండ్ గవర్నర్ (సీపీ రాధాకృష్ణన్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. కొత్త గా నియమితులైన గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ హైదరాబాద్‌కు రానున్నారు. రాత్రి 8.20 గంటలకు రాంచీలోని రాజ్ భవన్ నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి 8.40కి స్థానిక బిర్సా ముండా ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. రాత్రి 9.10కి రాంచీ ఎయిర్ పోర్టు నుంచి విమానంలో హైదరాబాద్ కు పయనం అవుతారు. రాత్రి 10.55 గంటలకు గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గాన -మిగతా 2 లో

## అందుబాటులోకి సి విజిల్ యాప్

• అక్రమాలపై నేరుగా ఫిర్యాదు చేసే సౌలభ్యం




తరంగాలు-న్యూఢిల్లీ,

ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన మరుక్షణం నుంచే 'సి విజిల్' యాప్ అందుబాటులోకి తెచ్చింది. ఎన్నికల ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయాలంటే సరైన సాక్ష్యాధారాలు ఉండాలి. అలాంటి సాక్ష్యాలను కేంద్ర ఎన్నికల సంఘం(ఇఅ) ముందు ఉంచడమే ఈ యాప్ లక్ష్యం. అక్రమాలకు సంబంధించిన ఫొటో లేదా వీడియో లేదా ఆడియో రూపంలో రికార్డ్ చేసి యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. ఫిర్యాదు చేసిన 5 నిమిషాల్లో ఎన్నికల అధికారులు రంగంలోకి దిగుతారు. దీనిపై విచారణ చేపట్టి 100 నిమిషాల్లో సదరు ఫిర్యాదుపై కచ్చితమైన చర్యలు తీసుకుంటారు. దీన్ని పౌరులు ఎవరైనా వినియోగించవచ్చు. పార్టీలకు అతీతంగా ఎవరు -మిగతా 2 లో



## తెలంగాణ హైకోర్టుకు మరో ఇద్దరు జడ్జిలు

•కేంద్ర న్యాయ మంత్రిత్వశాఖ ఉత్తర్వులు జారీ

న్యూఢిల్లీ, : తెలంగాణ హైకోర్టుకు కొత్తగా ఇద్దరు న్యాయమూర్తుల నియామకం జరిగింది. మధ్యప్రదేశ్ హైకోర్టు జడ్జిగా ఉన్న జస్టిస్ సుజయ్ పాల్, కోల్‌కతా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మౌసమి భట్టాచార్య తెలంగాణ ఉన్నత న్యాయస్థానానికి బదిలీ అయ్యారు. ఈ మేరకు కేంద్ర న్యాయ మంత్రిత్వశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కేరళ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అను శివరామన్‌ను కర్ణాటక హైకోర్టుకు బదిలీ చేశారు. సుప్రీంకోర్టు కొలీజియం గత నెలలో జస్టిస్ మౌసమి భట్టాచార్య బదిలీకి సంబంధించి కేంద్రానికి సిఫారసు చేసింది. ఇక -మిగతా 2 లో


# కవితక్కా తీహార్ జైలుకు స్వాగతం

• ఆ తరవాత వచ్చేది ఇక కేజ్రీవాలే

• జైలునుంచి సుఖేశ్ చంద్రశేఖర్ సంచలన లేఖ

తరంగాలు-న్యూఢిల్లీ,

ఎమ్మెల్సీ కవిత అరెస్టుపై జైలు నుంచి సుఖేశ్ చంద్రశేఖర్ సంచలన లేఖ రాశారు. ఇప్పటి వరకూ కవితను చేస్తూ ఆయన ఎన్నో లేఖలు విడుదల చేశారు. కవితకు.. తనకు మధ్య జరిగిన ఛాటింగ్ వివరాలను సైతం సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఇన్నాళ్లుగా తప్పుడు కేసులు, తప్పుడు ఆరోపణలు, రాజకీయ కక్ష సాధింపు అంటూ చెప్పినవన్నీ అబద్దాలని తేలింది. ఇన్నాళ్లకు నిజం బయటికొచ్చిందని.. చేసిన పనుల కర్మ ఫలం ఇప్పుడు వెంటాడుతోందని సుఖేష్ లేఖలో పేర్కొన్నారు. నిజం శక్తి ఏంటో తెలుసుకోవాలి. ఎదుర్కోవాల్సి -మిగతా 2 లో




# 27నుంచి జగన్ బస్సు యాత్ర

- మేమంతా సిద్ధం పేరుతో యాత్ర
- ఇడుపులపాయ నుంచి ప్రారంభం
- మేనిఫెస్టోలో అమలు చేసిన వాటినే చెబుతాం
- ఐదేళ్లలో 20 ఏళ్ల అభివృద్ధిని చేసి చూపించాం
- మా బ్రాండ్ కేవలం జగన్ మాత్రమే
- ఎవరెన్ని కూటములు కట్టినా బెదిరేది లేదు
- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి



తరంగాలు-అమరావతి,

ఈ నెల 27న ఇడుపులపాయ నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బస్సు యాత్ర ప్రారంభం కానుందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి వెల్లడించారు. రూట్ మ్యాప్‌ను వైఎస్సార్‌సీపీ నేతలు మీడియా సమావేశంలో వివరించారు. సిద్ధం సభలు జరిగిన ప్రాంతాలు కాకుండా, మిగిలిన ప్రాంతాల్లో బస్సు యాత్ర జరుగుతుందన్నారు. సిద్ధం సభలో లక్షలాది మంది పాల్గొన్నారన్నారు. మేనిఫెస్టోలో 99 శాతం అమలు చేశామని, -మిగతా 2 లో

# నకిలీ మహిళా ఎస్సై అరెస్ట్

•పెళ్లి చూపుల సందర్భంలో బయటపడ్డ మోసం

తరంగాలు-నల్లగొండ,

గతేడాది కాలంగా నకిలీ ఎస్ఐగా చెలామణి అవుతున్న మాళవిక అనే యువతిని పోలీసులు అరెస్ట్ చేశారు. నల్గొండ జిల్లా నార్కట్‌పల్లికి చెందిన యువతి మాళవిక తాను శంకర్ పల్లి ఎస్ఐని అని అందరినీ నమ్మించింది. ఆఖరికి పెళ్లి సంబంధానికి కూడా యూనిఫామ్‌లో వెళ్లింది. అయితే పెళ్లి సంబంధం కుదుర్చుకునేందుకు అబ్బాయి తరపు వారు వివరాలు ఆరా తీశారు. ఉన్నతాధికారులను -మిగతా 2 లో





## అకాల వర్షంతో రైతులకు నష్టం

-వెంటనే ఆదుకోవాలన్న హరీష్ రావు

తరంగాలు-హైదరాబాద్,

అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఆదిలాబాద్, నిజామాబాద్, కామారెడ్డి, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, మెదక్, సిద్దిపేట, రంగారెడ్డి తదితర జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వాన అన్నదాతను -మిగతా 2 లో

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI. TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# హిందూశక్తిని నాశనం చేసే కుట్ర

(మొదటి తరువాయి)

ప్రాణత్యాగానికైనా తాను సిద్ధని ప్రకటించారు. కాగా ఆదివారం తాను శక్తిపై చేసిన వ్యాఖ్యలపై రాహుల్ సోమవారం వివరణ ఇచ్చారు. తాను మతపరమైన శక్తి గురించి మట్లాడలేదని, అధర్మం, అవినీతి, అస్యతాలకు చెందిన శక్తి గురించి మట్లాడానని ఆయన తెలిపారు. కాగా..సేలం సభలో మోడీ ప్రసంగిస్తూ ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలు ఇతర పతాల గురించి ఎన్నడూ తప్పుగా మాట్లాడరని, కాని హిందూ మతాన్ని దూషించడానికి క్షణం కూడా ఆలస్యం చేయరని ఆరోపించారు. ఎన్నికల ప్రచారం మొదలైందని, ఇండియా కూటమి ముంబైలో నిర్వహించిన తన మొదటి సభలోనే తన దురుద్దేశాలను బయటపెట్టుకుందని మోడీ విమర్శించారు. మనం శక్తి అని పిలుపుచుకున్న విశ్వాసాన్ని నాశనం చేస్తామని ఇండియా కూటమి ప్రకటించిందని, హిందూత్వంలో శక్తి అంటే ఏమిటో తమిళనాడులోని ప్రతి ఒక్కరికి తెలుసునని ఆయన వ్యాఖ్యానించారు. తమిళనాడులో శక్తి అంటే కంచి కామాక్షి అమ్మవారు, మదుర మీనాక్షి అమ్మవార్లతోపాటు శక్తి పీఠం, సమయపురం మారియమ్మన్ వంటి స్త్రీ రూపంలో ఉన్న దేవతామూర్తులని అర్థమని ప్రధాని చెప్పారు. అంతేగాక హిందూ మతంలో శక్తి అంటే మాతృ శక్తి, నారీ శక్తి అని కూడా అర్థమని ఆయన వివరించారు. జాతపీయ కవి సుబ్రమణ్య భారతిని గుర్తు చేస్తూ భారత మాతను శక్తి స్వరూపిణిగా ఆయన పూజించారని, దేశ నారీ శక్తిని కూడా ఆరాధించారని ప్రధాని తెలిపారు. తాను కూడా శక్తి ఉపసాకుడినని మోడీ చెప్పారు. ఇ శక్తిని నాశనం చేస్తామని కాంగ్రెస్, డిఎంకెకు చెందిన కూటమి



అంటోందని ఆయన ఆరోపించారు. అంతేగాక ఇండియా కూటమి నాయకులు కావాలనే పదేపదే హిందూ మతాన్ని అవమానిస్తుంటారని, బాగా ఆలోచించే వారు ఆ పని చేస్తుంటారని ప్రధాని దుయ్యబట్టారు. ఇతర మతాలు వేటినీ వారు దూషించరని, కాని హిందూ మతాన్ని తిట్టడానికి క్షణం కూడా ఆలస్యం చేయరని ఆయన చెప్పారు. అందుకే తమిళనాడు సంస్కృతితో ముడిపడిన సెంగోల్‌ను పార్లమెంట్‌లో ప్రతిష్టించడాన్ని వారు వ్యతిరేకించారని, ఆయన ఆరోపించారు. శక్తిని అంతం చేయాలనుకున్న వారు తామే నాశనమైపోయారని మన పురాణాలు చెబుతున్నాయని, తమిళనాడు ప్రజలు కూడా ఏప్రిల్ 19న శక్తి వ్యతిరేకులను అంతం చేయాలని పరోక్షంగారాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల తేదీని ప్రస్తావిస్తూ ప్రధాని పిలుపునిచవ్చారు. మాజీ ముఖ్యమంత్రి జె జయలిత బతికున్న రోజుల్లో ఆమె పట్ల డిఎంకె ఎలా వ్యవహరించిందో అందరికీ తెలుసునని ఆయన వ్యాఖ్యానించారు. డిఎంకె నిజస్వరూపం ఇదేనని ఆయన అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును కూడా డిఎంకె వ్యతిరేకించిందని ఆయన అన్నారు. ఈ కారణంగానే తమిళనాడులో మహిళలపై నేరాలు పెరిగిపోతున్నాయని ప్రధాని చెప్పారు. మహిళా వ్యతిరేకి అయిన డిఎంకెను ఎన్నికల్లో ఓడించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారం నుంచి దూరం కాగానే దేశంలో 5జి స్థాయి కమ్యూనికేషన్ వచ్చిందని ఆయన చెప్పారు. అయితే డిఎంకె దృష్టిలో 5జి నిర్వచనం తమిళనాడులో ఒకే కుటుంబానికి చెందిన ఐదవ తరం పాలించడమేనని మోడీ విమర్శించారు. 2జి కుంభకోణానికి పాల్పడి డిఎంకె దేశానికి, తమిళనాడుకు అపఖ్యాతి తీసుకువచ్చిందని ఆయన అన్నారు. మోడీ తన ప్రసంగంలో 10 సంవత్సరాల క్రితం సేలం జిల్లాలో హత్యకు గురైన బిజెపి కార్యకర్త ఆడివి వి రమేష్‌ను గుర్తు చేసుకుని భావోద్వేగానికి గురయ్యారు. 2013లో హత్యకు గురైన పార్టీ కార్యకర్త రమేష్‌ను తలచుకుని భావోద్వేగంతో ఆయన గొంతు మూగబోయింది. కొద్ది సేపటికి తేరుకున్న ఆయన పార్టీకి రమేష్ అందచేసిన సేవలను గుర్తు చేశారు. ఆడిటర్ రమేష్‌ను తాను మరవలేనని, దురదృష్టవశాత్తు రమేష్ మన మధ్యలో లేరని ఆయన చెప్పారు. పార్టీ కోసం రాత్రిపగలు కష్టపడ్డ రమేష్ మంచి వక్తని ఆయన తెలిపారు. హత్యకు గురైన రమేష్‌కు నివాళులర్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. మోడీ తన ప్రసంగంలో తమిళ భాషను కూడా కీర్తించారు. కాగా..సభ ప్రారంభానికి ముందు ఓపెన్ రూఫ్ టాపు వాహనంలో సభా వేదిక వద్దకు వచ్చిన ప్రధానికి 11 శక్త అమ్మవార్లు ప్రత్యేక స్వాగతం పలికారు. ఎన్‌డిఎ కూటమి భాగస్వామ్య పక్షంలోని బహిష్కృత ఎఐఎడిఎంకె నాయకుడు ఓ పన్నీర్‌సెల్వన్, పిఎంకె వ్యవస్థాపకుడు ఎస్ రామదాస్, ఎఎంఎంకె నాయకుడు టిటివి దినకరన్ తదితరులు ప్రధానికి స్వాగతం పలికారు.

# 27నుంచి జగన్ బస్సు యాత్ర

(మొదటి తరువాయి)

అదే విషయాన్ని ప్రజలకు చెప్పి ఓటు అడుగుతామని సజ్జల పేర్కొన్నారు. నాలుగు సిద్ధం సభలతో క్యాడర్‌ను ఎన్నికలకు సమాయత్తం చేశాం. ఈ ఐదేళ్లలో 20 ఏళ్ల అభివృద్ధిని చేసి చూపించాం. సిద్ధం సభలు జాతీయ స్థాయిలో పేరు పొందాయి. దీనికి కొనసాగింపుగా 'మేమంతా సిద్ధం' పేరుతో జగన్ బస్సు యాత్ర చేస్తారు. ఇడుపులపాయ నుండి ఈ బస్సుయాత్ర మొదలు పెడతారు. రాష్ట్రమంతటా ఉన్న కోట్లాది మంది వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను కలుస్తారు. సిద్ధం సభలు జరిగిన జిల్లాలు మినహా మిగిలిన జిల్లాల్లో బస్సుయాత్ర సాగుతుంది. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే వరకు యాత్ర జరుగుతుంది. తరువాత మిగిలిన నియోజక వర్గాలలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు' అని సజ్జల పేర్కొన్నారు. సీఎంగా ప్రజల సంక్షేమం కోసం వైఎస్ జగన్ కష్టపడ్డారు. ప్రొద్దుటూరులో తొలి మేమంతా సిద్ధం సభ జరుగుతుంది. సీఎం జగన్ సభలకు ఊర్లకు ఊర్లే కదిలి వస్తాయి. అందరూ ఆశ్చర్యపడేలా సభలు ఉంటాయి. ఉదయం కొన్ని వర్గాలతో ఇంటరాక్షన్స్ ఉంటుంది. వారినుండి సలహాలు సూచనలు తీసుకుంటారు. పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో కనీసం రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో యాత్ర ఉండేలా చూస్తున్నాం . తొలిరోజు ప్రొద్దుటూరులో సభ ఉంటుంది. రెండవ రోజు నంద్యాల, లేదా ఆళ్లగడ్డలో ఇంటరాక్షన్. నంద్యాలలో బహిరంగ సభ. 29న ఎమ్మిగనూరులో సభ ఉంటుందని సజ్జల వెల్లడించారు. సిద్ధం ప్రతిధ్వనికి కొనసాగింపుగా సీఎం జగన్ బస్సు యాత్ర ఉంటుందని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తరుణంలో ఇప్పటికే వైఎస్సార్‌సీపీ 4 సిద్ధం సభలు లక్షలాది మంది కార్యకర్తలతో నిర్వహించింది. రాష్ట్రంలో నాలుగు చోట్ల ఉత్తరాంధ్ర నుంచి అనంతపురం వరకూ నిర్వహించాం. ఈ నాలుగు సభలు జరిగిన తీరు, అక్కడికి వచ్చిన లక్షలాది మంది వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు..మా అధినాయకుడు సీఎం జగన్‌కి నీరాజనాలు పట్టారు. చెప్పిన మాట మీద నిలబడి, విశ్వసనీయతకు మారుపేరుగా ఐదేళ్ల పాలనలో ప్రజలకు 20 ఏళ్ల పాటు జరగనంత అభివృద్ధి, సంక్షేమాన్ని అందించారు. మేనిఫెస్టోలో 99 శాతం అమలు చేసి మేనిఫెస్టోలకే కొత్త అర్థం ఇచ్చి.. ఇలా ఉండాలి ఒక రాజకీయ పార్టీ, ఒక నాయకుడు అనే మార్గదర్శకత్వం ఇచ్చారు. ఇప్పుడు ఎన్నికల షెడ్యూల్ వచ్చిన నేపథ్యంలో నెక్స్ట్ స్టెప్‌గా బస్సు యాత్ర చేపడుతున్నారు. ఇడుపులపాయ నుంచి ఉత్తరాంధ్ర వరకూ ఈ బస్సు యాత్ర నిర్వహించాలని తలపెట్టాం. ఒక వైపు సిద్ధం సభల ప్రతిధ్వని వినిపించింది. జాతీయ స్థాయిలో కూడా అందరి దృష్టి ఇటువైపు పడింది. దానికి కొనసాగింపుగా క్షేత్ర స్థాయిలోకి వెళ్లి మేము సిద్ధం, మా బూత్ సిద్ధం అని బూత్ స్థాయిలో కూడా చైతన్యవంతులయ్యారు .వచ్చే ఎన్నికలకు సమాయత్తంగా ఉన్నామని వారు ప్రకటిస్తున్నారు. ఇడుపులపాయ నుంచి ఉత్తరాంధ్ర వరకూ ఈ నెల 27 నుంచి ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి గారు ఇడుపులపాయ నుంచి బస్సు యాత్ర ప్రారంభిస్తారు. కార్యకర్తలందరినీ మేమంతా సిద్ధం అని సమాయత్తం చేసేందుకు, వారిలో చైతన్యం నింపేందుకు ఈ బస్సు యాత్ర అని సజ్జల వివరించారు. రాష్ట్రమంతటా ఉన్న కోట్లాది మంది అభిమానులు, పార్టీ కార్యకర్తలు ఎన్నికల యుద్ధానికి సన్నద్ధం అని డిక్లేర్ చేసే సందర్భం ఇది. 27వ తేదీ మొదలైతే.. నోటిఫికేషన్ వచ్చే దాదాపు 18వ తేదీ వరకూ ఈ బస్సు యాత్ర కొనసాగే అవకాశం ఉంది. సిద్ధం సభలు జరిగిన నాలుగు నియోజకవర్గాలు పోను మిగిలిన నియోజకవర్గాలన్నీ కలిసి వచ్చేలా బస్సు యాత్ర ప్లాన్ జరుగుతుంది. ఆ తర్వాత నోటిఫికేషన్, నామినేషన్లు మొదలైనప్పటి నుంచీ ఎన్నికల సభలకు ముఖ్యమంత్రి బయలుదేరతారు. మా పార్టీ పెట్టినప్పటి నుంచీ అట్టడుగు వర్గాల వైపు నిలబడి అధికారం వచ్చిన తర్వాత ఈ ఐదేళ్లు వారి కోసం జగన్ తపన పడ్డారు. ఇదే రీతిలో 27వ తేదీ నుంచి పూర్తిగా ఆయన యాత్రలోనే ఉంటారు. పండుగలు, సెలవులు వచ్చినా ఆయన అక్కడే ఉంటారు. 27వ తేదీ ఉదయం ఇడుపులపాయలో మహానేత వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళు లు అర్పిస్తారు. ఆ రోజు సాయంత్రం ప్రొద్దుటూరు చేరుకుని అక్కడ తొలి 'మేమంతా సిద్ధం'సభ జరుగుతుంది. చాలా పెద్ద ఎత్తున ఈ సభలు జరుగుతాయి.. అంచనాలకు మించి జరుగుతాయి. గతంలో ఎన్నడూ లేనంతగా రోజుకో ఒక మహాసభ జరుగుతుంది. ప్రతి పార్లమెంటు, ప్రతి జిల్లా మేం సిద్ధం అని డిక్లేర్ చేసేలా ఈ సభలు జరుగుతాయి. బస్సు యాత్రలో ప్రతి రోజు ఉదయం వివిధ వర్గాలతో ఇంటరాక్షన్ కార్యక్రమం ఉంటుంది. ఈ ఐదేళ్ల పరిపాలన చూసిన తర్వాత ఇంకా ఏమైనా సలహాలు, సూచనలు కూడా తీసుకుంటారు. మధ్యాహ్నం తర్వాత పార్టీ వారిని కలుస్తారు. సభ జరిగే నియోజకవర్గానికి వెళ్లి అక్కడి సభలో పాల్గొంటారు. వీలైనంత వరకూ ఒక పార్లమెంటులో రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో సభలు పెడితే బాగుంటుందని భావిస్తున్నాం. ఎంత మంది కూటమి కట్టినా మా బ్రాండ్ జగన్ అని సజ్జల స్పష్టం చేశారు. అన్ని రకాల శక్తులు, ప్రత్యర్థులు ఏకంగా వస్తున్న పరిస్థితి చూస్తున్నాం. మా వైపు ఒంటరిగా వస్తున్నారు. ఈ యాత్రల తర్వాత ఎన్నికల సభలకు వెళ్తాం. ఇప్పటికి బస్సు యాత్ర 3 రోజుల వరకూ ఖరారు అయింది. తొలిరోజు ప్రొద్దుటూరులో, రెండో రోజు ఉదయం నంద్యాల లేదా అళ్లగడ్డ ఇంటరాక్షన్, సాయంత్రం నంద్యాలలో సభ ఉంటుందన్నారు. మూడో రోజు కర్నూలు పార్లమెంటులోకి ప్రవేశిస్తారు. ఎమ్మిగనూరులో సభ ఉంటుంది. ఈ బస్సు యాత్రలో సీఎం జగన్ యాక్టివిటీ అంతా పాదయాత్రలో ఎలా జరిగిందో అలానే జరుగుతుందని వివరించారు.

# కవితక్కా తీహార్ జైలుకు స్వాగతం

(మొదటి తరువాయి)

ఉంటుంది. నన్ను ఎవరూ ఏమి చేయలేరని అనుకునేవారు. కానీ కొత్త భారతదేశంలో చట్టమే అన్నింటికన్నా శక్తివంతమైంది. నేను గతంలో మీడియాకు విడుదల చేసిన లేఖల్లో 2 అంశాలు పొందుపరిచాను. అందులో ఒకటి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి పాలవుతుంది.. రెండోది తిహార్ (÷ు।।రజీస ఏజీతి) క్లబ్‌లో చేరేందుకు కవితకు కౌంట్ డౌన్ మొదలైంది. ఈ రెండూ ఇప్పుడు నిజమయ్యాయని అనిపిస్తోంది. కవిత అరెస్టుతో అవినీతి పండోరా బాక్స్ ఓపెన్ అయింది. కవితతో పాటు ఆమె అవినీతి సహాయకులు, అవినీతి రాజు అరవింద్ కేజీవ్రాల్ చేసిన అక్రమాలన్నీ బయటపడతాయన్నారు. వేలాది కోట్ల రూపాయల ప్రజాధనం లూటీ చేసి సింగపూర్, హాంగ్‌కాంగ్, జర్మనీ వంటి దేశాలకు పంపిన విషయాలు బయటికొస్తాయి. ఇది ఎవరికి అర్థం కావాలో వారికి అర్థమైందని అనుకుంటున్నాను. అక్కా!..నేను వాట్సాప్ చాట్ స్క్రీన్ షాట్ల ద్వారా బయటపెట్టిన నెయ్యి డబ్బాల కథలు, రేంజ్ రోవర్ కలెక్షన్ కథలు, గోవా కథలు, కాంట్రాక్ట్ కథలు దర్యాప్తులో నిజమని తేలాయి. బయటపడే మార్గమే లేదు అక్కా. ఇప్పటికైనా నా విన్నపం ఒక్కటే.. అవినీతి సూత్రధారి అరవింద్ కేజీవ్రాల్ ను కాపాడేందుకు నిజాన్ని దాచే ప్రయత్నం చేయవద్దు. ఎందుకంటే ఈ దేశ ప్రజలు, న్యాయస్థానాలు నిజం తెలుసుకున్నాయి. ఇందుకు కావాల్సినంత సాక్ష్యాలు, ఆధారాలు ఉన్నాయి. ఏదేమైనా ఈడీ, సీబీఐ కన్‌ఫ్రంటేషన్ లో భాగంగా మిమ్మల్ని త్వరలోనే ముఖాముఖి చూస్తాను అక్కా.. మా గ్రేటెస్ట్ తిహార్ జైలుకు స్వాగతం అక్కా.. మీ మరో సోదరుడు, అవితిని సూత్రధారి అరవింద్ కేజీవ్రాల్ మీకు జైల్‌లో లగ్జరీ జీవితం అందంచేందుకు అన్ని ఏర్పాట్లు చేసి ఉంటారు. ఈ లేఖను ముగించే ముందు మరొక్క మాట చెప్పదల్చు కున్నా.. 'సినిమా ఇంకా మిగిలే ఉంది'. కేజీవ్రాల్ జీ.. తదుపరి ఇక మీరే. ఎంత ప్రయత్నించినా సాధ్యం కాదు. సినిమా ÷–లక్లైమాక్స్‌కు చేరుకుంది. కేజీవ్రాల్ జీ.. నా సోదరసోదరీమణులకు తిహార్ క్లబ్‌కు స్వాగతం పలుకుతున్నాను' అని సుఖేష్ చంద్రశేఖర్ లేఖలో పేర్కొన్నారు.

# నేడు గవర్నర్‌గా రాధాకృష్ణన్ బాధ్యతలు స్వీకరణ

(మొదటి తరువాయి)

బయలుదేరి రాత్రి 11.35 గంటలకు హైదరాబాద్ లోని రాజ్ భవన్ కు చేరుకోనున్నారు. బుధవారం ఉదయం 11:15 నిలకు తెలంగాణ గవర్నర్‌గా సిపి రాధాకృష్ణన్ అదనపు బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తున్న తెలంగాణ గవర్నర్ తమిళిసై సోమవారం తన పదవికి రాజీనామా చేశారు. ఈ రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపది ముర్మం ఆమోదించారు. అనంతరం తెలంగాణ కొత్త గవర్నర్‌గా ఝార్ఖండ్ గవర్నర్ సీపీ రాధాకృష్ణకు అదనపు బాధ్యతలు అప్పగించారు. తెలంగాణకు పూర్తి స్థాయి గవర్నర్‌గా నియమించే వరకు తెలంగాణ గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్ కొనసాగనున్నారు.


# తెలంగాణ హైకోర్టుకు మరో ఇద్దరు జడ్జిలు

(మొదటి తరువాయి)

బదిలీకి రాష్ట్రపతి ఆమోదముద్ర వేశారు. 1967లో పశ్చిమ బెంగాల్‌లో జన్మించిన జస్టిస్ మౌసమీ భట్టాచార్య 1997లో న్యాయవాదిగా ప్రాక్టీస్ మొదలు పెట్టారు. కోల్‌కతా, పట్నా, ఢిల్లీ, హైదరాబాద్ హైకోర్టుల్లో వాదనలు వినిపించారు. 2017 సెప్టెంబర్‌లో కోల్‌కతా హైకోర్టుకు అదనపు జడ్జిగా, 2019లో శాశ్వత జడ్జిగా నియమితులయ్యారు. జస్టిస్ సుజయ్ పాల్ 1990లో మధ్యప్రదేశ్ బార్ అసోసియేషన్‌లో పేరు నమోదు చేసుకున్నారు. 2011లో మధ్యప్రదేశ్ అదనపు జడ్జిగా, 2014లో శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు.

# అందుబాటులోకి సి విజిల్' యాప్


(మొదటి తరువాయి)




అవినీతికి పాల్పడినా ఈ యాప్(ంఖఖ)లో ఫిర్యాదు చేయవచ్చు. సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదలైన వెంటనే అన్ని వ్యవస్థలు ఎన్నికల కమిషన్ పరిధిలోకి వెళ్లిపోతాయి. ఎక్కడైనా అధికార పార్టీకి వ్యవస్థలు అనుకూలంగా ఉండకుండా అందరికి సమాన అవకాశాలు కల్పించేలా చేస్తుంది ఈసీ. ఈ క్రమంలోనే ప్రజలకి కూడా కొన్ని అధికారాలు ఇస్తోంది ఎన్నికల సంఘం. మీ ప్రాంతాల్లో అక్రమాలు జరిగినా అధికార దుర్వినియోగం కానీ, లేదా డబ్బుల పంపిణీ, ఇతర ప్రలోభాలు జరిగినా ఎన్నికల సంఘం దృష్టికి తీసుకురావచ్చు. అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం ప్రత్యేక వ్యవస్థలను ఏర్పాటు చేసింది. ఇందులో పౌరులను సైతం భాగస్వాములను చేస్తోంది. 'సి విజిల్'యాప్ ద్వారా అందరి అక్రమాలు వెలుగులోకి తీసుకొచ్చే అవకాశం కల్పించింది

# నకిలీ మహిళా ఎస్సై అరెస్ట్

(మొదటి తరువాయి)



సంప్రదించడంతో అసలు విషయం బయటపడింది. మాళవిక నకిలీ ఎస్ఐ అని గుర్తించారు. కాగా మాళవికను రైల్వే పోలీసులు అరెస్ట్ చేశారు. మాళవిక నార్కట్ పల్లికి చెందిన యువతి అని, నిజాం కాలేజీలో డిగ్రీ పూర్తి చేసిన ఆమె 2018లో ఆర్‌పీఎఫ్ ఎస్సై పరీక్ష రాసిందని తెలిపారు. కంటి సమస్య ఉండడంతో వైద్య పరీక్షల్లో ఆమె క్వాలిఫై కాలేదని వివరించారు. నల్గొండలో మాళవికను అదుపులోకి తీసుకున్నట్టు వివరించారు. శంకర్‌పల్లిలో విధులు నిర్వహిస్తున్నట్లు నమ్మించిందని పేర్కొన్నారు. ఆర్‌పీఎఫ్ ఎస్సైని అని చెప్పుకున్న ఆమె యూనిఫామ్, ఐడీ కార్డులను కూడా తయారు చేసుకుందని రైల్వే పోలీసులు వివరించారు. ఉద్యోగం రాలేదని తల్లి తండ్రులు బాధ పడుతుండడంతో ఆమె ఈ పని చేసినట్లు తేలిందన్నారు. కాగా ఇన్‌స్టాగ్రామ్‌లో ఆర్‌పీఎఫ్ యూనిఫామ్‌లో మాళవిక కొన్ని రీల్స్ కూడా చేసింది

# అకాల వర్షంతో రైతులకు నష్టం

(మొదటి తరువాయి)

అతలాకుతలం చేసిందన్నారు. పంటలు చేతికి రానున్న సమయంలో కురిసిన వడగండ్ల వాన రైతులకు కన్నీరు మిగిల్చిందని చెప్పారు. రెండు, మూడు రోజులుగా అకాల వర్షాలు కురుస్తున్నప్పటికీ ప్రభుత్వం కనీసం స్పందించడం లేదని విమర్శించారు. వెంటనే ఎకరాకు రూ.10 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు. 'ఆదిలాబాద్, నిజామాబాద్, కామారెడ్డి, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, మెదక్, సిద్దిపేట, రంగారెడ్డి తదితర జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వాన అన్నదాతను అతలాకుతలం చేసింది. పంటలు చేతికి రానున్న సమయంలో కురిసిన వడగండ్ల వాన రైతులకు కన్నీరు మిగిల్చింది. వరి, మొక్కజొన్న, జొన్న పంటలతోపాటు బొప్పాయి, మామిడి సహా ఇతర ఉద్యాన పంటలు దెబ్బతినడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారు. గతంలో అకాల వర్షాల వల్ల రైతులు నష్టపోతే, అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు స్వయంగా వెళ్లి రైతులను పరామర్శించి భరోసా కల్పించారు. అక్కడికక్కడే ఎకరాకు రూ. 10 వేల నష్టపరిహారం ప్రకటించి అమలు చేశారు. రెండు, మూడు రోజులుగా అకాల వర్షాలు కురుస్తున్నప్పటికీ, ప్రభుత్వం కనీసం స్పందించడం లేదు. రాజకీయాలు తప్ప, రైతు ప్రయోజనాలు పట్టని కాంగ్రెస్.. ఇప్పటికైనా మేల్కొని అన్నదాతకు అండగా నిలవాలి. జరిగిన పంట నష్టాన్ని తక్షణమే అచనా వేయడంతో పాటు, ఎకరాకు రూ. 10 వేల నష్ట పరిహారం చెల్లించాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.' అని హరీశ్ రావు ట్వీట్ చేశారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# ఎన్నికల నిర్వహణ సమర్థవంతంగా చేపట్టాలి

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్**
**-అక్రమ నగదు, లిక్కర్ కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి**
**-పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

ఎన్నికల నిర్వహణ సమర్థవంతంగా చేపట్టాలి : జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అక్రమ నగదు, లిక్కర్ కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. ఎన్నికల నిర్వహణలో ఏ దశలోనూ లోపాలు లేకుండా, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. మంగళవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి, ఏఆర్ఓ, డిఎస్పీ, ఏసీపీ, నోడల్ అధికారులతో లోకసభ ఎన్నికల నిర్వహణపై జిల్లా ఎన్నికల అధికారి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల విధులు చాలా కీలకమైనవని, ఎక్కడా ఏ చిన్న తప్పిదానికి తావివ్వకుండా వంద శాతం సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. శనివారం ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్ మేరక ఏప్రిల్ 18 నుండి 25 వరకు నామినేషన్ల స్వీకరణ, ఏప్రిల్ 26న స్క్రూటిని, ఏప్రిల్ 29 వరకు అభ్యర్థుల ఉపసంహరణ ఉండగా, మే 13న పోలింగ్, జూన్ 4న కౌంటింగ్ ఉంటుందని ఆయన అన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్ఎస్టి బృందాలను పూర్తి స్థాయిలో పనిచేసేలా చూడాలన్నారు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలకు వాహనాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. నిఘా బృందాలు తమకు కేటాయించిన ప్రదేశాల్లో విధుల నిర్వహణ చేయాలన్నారు. అసెంబ్లీ సెగ్మెంట్ల వారిగా కేటాయించిన బృందాలు ఏ ఏ ప్రదేశాల్లో ఏర్పాటు చేసింది అడిగి తెలుసుకున్నారు. ఏఆర్ఓ లు నిఘా బృందాల పర్యవేక్షణ చేయాలన్నారు. క్రిటికల్, వల్నరబుల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపు పూర్తి చేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం లోపల సిసి కెమెరా ల ఏర్పాటు వందశాతం చేయాలని, పోలీసుల నివేదిక మేరకు పోలింగ్ కేంద్రాల వెలుపల సిసి కెమెరాల ఏర్పాటుచేయాలన్నారు. ఏఆర్ఓలు, పోలీస్ అధికారులు తమ పరిధిలోని ప్రతి ఒక్క పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి, మౌళిక సదుపాయాల పరంగా, భద్రతా పరంగా చేపట్టాల్సిన చర్యల గురించి కార్యాచరణ చేయాలన్నారు. సువిధ సింగిల్ విండో ద్వారా అనుమతులు జారిచేయాలని, నిర్ణీత కాలవ్యవధిలోగా అనుమతులు జారీ అయ్యే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రవాణా కార్యాచరణ పకడ్బందీగా చేయాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు ఆయా సెగ్మెంట్ల పరిధిలోను, రిషిప్షన్ కేంద్రం ఒకేచోట కౌంటింగ్ కేంద్రం వద్ద ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శించి, రిషిప్షన్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు చూసుకోవాలన్నారు. ఎన్నికల పరిశీలకుల సందర్శన లోగా కౌంటింగ్ కేంద్రం ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. సి విజిల్ పై విస్తృత చేయాలన్నారు. యువతతో సమావేశాలు నిర్వహించి, సి-విజిల్ పై అవగాహన కల్పించాలన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఒక సెక్టార్ లో గరిష్టంగా పన్నెండు పోలింగ్ కేంద్రాలుండే విధంగా మరో పది అదనపు సెక్టార్లు ఏర్పాటుచేశామన్నారు. ఒక పోలింగ్ కేంద్రం ఒకటి కంటే ఎక్కువ సెక్టార్లలో ఉండకుండా చూడాలన్నారు. 85 సంవత్సరాలు పైబడిన వారికి, దివ్యా%శీ%గులకు హెూం ఓటింగ్ నిమిత్తం ఫారం - 12డి లను ఇంటింటికి అందజేయాలన్నారు. సమావేశంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. అక్రమ నగదు, లిక్కర్, ప్రలోభాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో పన్నెండు ఎఫ్ఎస్టి, పదిహేను ఎస్ఎస్టి, రెండు ఇంటిగ్రేటెడ్ ఇంటర్ స్టేట్ చెక్ పోస్టులు, పది ఇంటర్ స్టేట్ చెక్ పోస్టులు, ఎనిమిది ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు, 24 గంటల నిఘా ఉంచినట్లు తెలిపారు. సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ప్రజలతో మర్యాదగా మెదగాలన్నారు. అనుమానిత రవాణా పట్ల చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రచార సామాగ్రిపై ప్రచురణకర్త పేరు, వివరాలు లేకుంటే సీజ్ చేయాలన్నారు. సీజర్ కు 102 కూడా ఉపయోగించాలన్నారు. సీజర్ సమయంలో అన్ని నియమ నిబంధనలను పాటించాలన్నారు. క్రిటికల్, వల్నరబుల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపు మార్గదర్శకాల మేరకు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, శిక్షణా ఐపిఎస్ పి. మౌనిక, అదనపు డిసిపి ప్రసాద రావు, భద్రాద్రి కొత్తగూడెం అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఖమ్మం, కల్లూరు, కొత్తగూడెం ఆర్డీవోలు గణేష్, శ్రీనివాస్, మధు, డిసిఓ మురళీధర్ రావు, ఐటి అధికారి సాయి కుమార్, జిల్లా శిక్షణ నోడల్ అధికారి కే. శ్రీరామ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గుడిసె కాలనీ వాసులకు
# మౌలిక వసతులు కల్పించాలి

**-సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి**




**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**

వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండల్ శివనగర్ లోని సిపిఐ జిల్లా ఆఫీస్ లో రామ సందీప్ అధ్యక్షత లో జక్కలొద్ది సమితి సమావేశం జరిగింది ఈ మీటింగ్ కి ముఖ్య అతిధిగా సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి పాల్గొన్నారు మీటింగ్ ని ఉద్యేశించి మేకల రవి మాట్లాడుతు రామ సురేందర్ నగర్ (జక్కలొద్ది) ఏళ్ళ తరబడి నివాసాలు ఏర్పాటు చేసుకొని చీకట్లో, మురుగులో నివాసం ఉంటున్న రామ సురేందర్ నగర్ జక్కలొద్ది గుడిసె వాసులకు మౌలిక వసతులు కల్పించలని సిపిఐ జిల్లా కార్యదర్శి అన్నారు. ప్రజా పాలన లో భాగంగా నిరుపేదలైన జక్కలొద్ది గుడిసె వాసులకు పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ పతకం క్రింద 5 లక్షల ఇవ్వాలని అధికార పార్టీ ని కోరారు ప్రజా పాలన అని చెప్పుకునే కాంగ్రెస్ పేద ప్రజలను ఆదుకోవాలని అన్నారు రాబోయే పార్లమెంటు ఎన్నికలలో మతతత్వ బిజెపి పార్టీకి బుద్ధి చెప్పాలని లౌకిక వాద శక్తులను అధికారంలోకి తీసుకురావాలని ప్రజలను కోరారు పార్టీ జిల్లా సహాయకార్యదర్శి షేక్ బాష్ మియా మాట్లాడుతూ గత 3 సంవత్సరాల నుండి 2700 కుటుంబాలు జక్కలొద్ది రామ సురేందర్ నగర్లో నివాసం ఉంటున్నారు అన్నారు. గుడిసె కాలనీ వాసులు రాత్రి వేళల్లో చీకట్లో ఉండాల్సి వస్తుందని వర్షం పడితే రోడ్లు, మురుగు కాలువలు లేక మురుగులోనే మగ్గిపోతున్నారని అన్నారు. ఇళ్లల్లో కరెంటు సౌకర్యం, వీధుల్లో లైట్లు లేక చీకట్లో ఉండాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్మించుకున్న ఇళ్లకు పట్టాలు మంజూరు చేయాలని కోరారు . వెంటనే ప్రభుత్వం స్పందించి జక్కాలొద్ది రామ సురేందర్ నగర్ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని అన్నారు . రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజా ప్రతినిధులు ఓట్ల కోసం కాలనీకి రావాలంటే సమస్యలు పరిష్కరించాల్సిందేనని అన్నారు. అధికార పార్టీ అధికారులు స్పందించికాలనీలో మంచినీటి సౌక ర్యాన్ని కల్పిస్తూ రేషన్ షాప్ కూడా ఏర్పాటు చెయ్యాలని కోరారు , అదేవిదంగా నిరుపేదలైన కాలనీ వాసులకు పింఛన్ లు కాలనీకి వచ్చి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దండు లక్ష్మణ్ సిపిఐ జిల్లా కార్యవర్గ సంగి ఎల్లేందర్ సిపిఐ జిల్లా నాయకులు యాకాంబ్ర చారి సిపిఐ మండల నాయకులు రాజేందర్ సిపిఐ రామ సురేందర్ నగర్ అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షులు, సెక్రటరీ గజ్జ చందు కమిటీ సభ్యులు కొత్తూరు అనీల్ కొత్తూరు రాజు జన్ను భరత్ బక్కి శివ కలకోట శ్యామ్ వెంకటేశ్వర్లు, బూడిద వెంకటేశ్వర్లు యాకయ్య,దసరాపు అనీల్, కోటేశ్వర్, లక్ష్మణ్ మాదాసు దీపక్,సునీల్,జిట్ట గణేష్, శ్రీనివాస్ చిలగాని రాజు సుమలత, ఎండీ పాషా,బొంత సంపత్ గోళ్లేనా సంపత్ రవీందర్ ఎండీ సలీం, ఎండీ రఫీక్, పూల రాకేష్,రేవతి,కోమల ఓర్సు రేణుక, షాహిన్,నిమ్మల లావణ్య, మరిగిద్దె లావణ్య, రత్న అనూష కూన రాధికా ఉమ ప్రమీల సవిత, స్వప్న, పాల్గొన్నారు.


# నర్సరీలలో మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**-పాఠశాలలు, నర్సరీలను పరిశీలించిన ఎంపీడీఓ రామకృష్ణ**



**పినపాక/తరంగాలు**

వేసవికాలంలో ఎండలు మండిపోతూ ఉండడంతో, నర్సరీలలోని మొక్కలను కాపాడుకోవడానికి గ్రీన్ నెట్ ను ఏర్పాటు చేయాలని కార్యదర్శిలకు ఎంపీడీవో రామకృష్ణ ఆదేశించారు. మంగళవారం మండలంలోని దుగినేపల్లి, చెగార్శల, జానంపేట లలో ఏర్పాటు చేసిన నర్సరీలని ఆయన పరిశీలించారు. నర్సరీ లలో ఉదయం సాయంత్రం తప్పకుండా నీటిని అందించాలని, మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నర్సరీని కాపాడడంతోపాటు గ్రామంలోని తాగునీటి సమస్య తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టిని సాధించాలని ఆయన కార్యదర్శిలను ఆదేశించారు. దుగినేపల్లి, చెగర్శల, జానంపేట లో ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. అక్కడ గల వంట షెడ్ లను , పరిసరాలు, తరగతి గది నిర్వహణ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఏపీవో వీరభద్ర స్వామి, స్థానిక సెక్రటరీలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు



# వలస ఆదివాసి గ్రామంలో సమస్యలు పరిశీలించిన ఎంపీఓ

**- ఐదు కిలోమీటర్లు నడిచి వలస ఆదివాసి గ్రామం చేరుకున్న ఎంపీఓ**
**- పి ఓ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరిస్తానన్న ఎంపీఓ**




**పినపాక/తరంగాలు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం తోగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల వలస ఆదివాసి గ్రామం టేకులపల్లి గ్రామాన్ని పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు పర్యటించి, అక్కడ గల సమస్యలను పరిశీలించారు. సుమారు ఐదు కిలోమీటర్లు కాలినడకన నడుస్తూ గ్రామాన్ని ఎంపీఓ చేరుకున్నారు. టేకుల గూడెం గ్రామంలో తాగునీటి సమస్యను పరిశీలించారు. చెలిమ ద్వారా నీటిని తెచ్చుకుంటున్న పరిస్థితి పరిశీలించారు. వలస ఆదివాసి గిరిజనులు పడుతున్న కష్టాలను స్వయంగా ఆయన చూశారు. ఇంతవరకు తమ గ్రామానికి వచ్చిన అధికారి లేడంటూ గ్రామస్తులు ఆయనను అభినందించారు. చలిమ పరిసర ప్రాంతంలో నీరు నిలవ ఉండేలా వరలను ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి నీరు అందించే ఏర్పాటు చేస్తామన్నారు. టేకులపల్లి గ్రామంలో బోర్ తీయడానికి ఫారెస్ట్ పర్మిషన్లు అడ్డు వస్తున్నాయని దీనిపై సంబంధిత అటవీ అధికారులను, పిఓను కలిసి ఈ ప్రాంత సమస్యను విన్నవిస్తామని ఎంపీఓ తెలిపారు. అనంతరం అక్కడ ఉన్న అంగన్వాడి పాఠశాలను పరిశీలించారు. 5 కిలోమీటర్లు నడిచి వస్తు ప్రతిరోజు పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్న అంగన్వాడి టీచర్ చంద్రకళను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానిక సెక్రటరీ కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కోసం కష్టపడ్డ
# ప్రతి ఒక్కరికి గుర్తింపు లభిస్తుంది

**-: గౌడిశాల రామనాథం.**


**పినపాక/తరంగాలు**



కాంగ్రెస్ పార్టీలో నిజాయితీగా పిసిసి ఆదేశాల ప్రకారం పనిచేసే ప్రతి నాయకుడికి, కార్యకర్తకి సరైన సందర్భంలో గుర్తింపు తప్పక లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ పినపాక మండల అధ్యక్షుడు గౌడిశాల రామనాథం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండు రోజుల క్రితం 37 కార్పొరేషన్లకు చైర్మన్ లను నియమిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం దీనిలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యేగా గతంలో పనిచేసి ప్రజల మన్ననలను పొందిన మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు అటవీ అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించడాన్ని హర్షిస్తూ హైదరాబాదులోని తమ నివాసంలో పినపాక మండల అధ్యక్షుడు గౌడిశాల రామనాథం పోదెం వీరయ్య ను కలిసి శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్చాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రామనాథం మాట్లాడుతూ పార్టీ ఆదేశాలను సిరసావహిస్తూ ఏ స్థానంలో పోటీ చేయమని ఆదేశించిన మరుక్షణమే గెలుపు కోసం అంకితభావంతో పనిచేసి విజయాన్ని పొందిన మంచి వ్యక్తిగా అభివృద్ధి లక్ష్యంగా తన ఎమ్మెల్యే పదవీకాలంలో ఎటువంటి అవినీతి ఆరోపణలకు అవకాశం ఇవ్వకుండా నిజాయితీతో కష్టపడి పని చేసిన మంచి వ్యక్తి అని అటువంటి నాయకుని గుర్తించి తగిన అవకాశం ఇవ్వడం భద్రాచలం పినపాక ములుగు నియోజకవర్గ ప్రజలందరినీ ఆనందపరిచిందని అటవీ అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ గా తమ బాధ్యతలను కర్తవ్యాలను చిత్తశుద్ధితో నెరవేర్చి ఆ పదవికి వన్నె తెచ్చే విధంగా వారి పనితనం ఉంటుందని ఆశిస్తూ ఈరోజు వారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని తెలిపారు.

# పిక్సెనరీ మొబైల్ ఆప్ ప్రారంభం

**-పిక్సెనరీ ఆప్ ని ఉపయోగించుకొని అవకాశాలను పెంచుకోవాలి...**
**- తెలంగాణా స్టేట్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ హుస్సేన్..**




**తరంగాలు/హన్మకొండ ప్రతినిధి:**

హనుమకొండ, వరంగల్, కాజీపేట ఫోటోగ్రఫీ ఆండ్ వీడియోగ్రఫీ రంగానికి చెందిన ప్రొఫెషనల్స్ కి ఉపయోగపడే పిక్సెనరీ మొబైల్ ఆప్ ప్రారంభ కార్యక్రమం హనుమకొండ శ్రీ మాతా ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణా స్టేట్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ హుస్సేన్ , గౌరవ అతిథులుగా వరంగల్ జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గాదె లింగమూర్తి, గ్రేటర్ వరంగల్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రంగు సదానందం , తెలంగాణా స్టేట్ మహిళా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు లింగబత్తుల జయమాధురి, పిక్సెనరీ టెక్నాలజీస్ సంస్థ డైరెక్టర్లు కొంపెల్లి ప్రణీత్, చింతకింది శ్రీకాంత్, పెద్ద సంఖ్యలో ఫోటోగ్రఫీ,వీడియోగ్రఫీ రంగ నిపుణులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి షేక్ హుస్సేన్ మట్లాడుతూ ఫోటోగ్రఫీ ఆండ్ వీడియోగ్రఫీ వారికి ఎంతగానో ఉపయోగపడె పిక్సెనరీ ఆప్ ని వాడుకొని అవకాశాలను పెంచుకోవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్, కాజీపేట ఫోటోగ్రఫీ ఆండ్ వీడియోగ్రఫీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీ సమస్యలపై విచారణ

## ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టర్

తరంగాలు //భద్రాద్రి ప్రతినిధి //
మెడికల్ కాలేజీలో విద్యార్థులు హాస్టల్లో కనీస సౌకర్యాలు లేవని,హాస్టల్ ఫుడ్ నాణ్యత లేదని,త్రాగునీరు సక్రమంగా అందించడం లేదని, మెస్ చార్జీలు వసూలు చేస్తున్నారని, అధిక బస్సు చార్జీలు వసూలు చేస్తున్నారని, ప్రిన్సిపల్, అసిస్టెంట్లు క్రమశిక్షణ నెపంతో రాత్రులు హాస్టల్ క్యాంపస్ లోకి ప్రవేశించి, వీడియోలు రికార్డ్ చేస్తూ బెదిరిస్తూ విద్యార్థులతో దురుసుగా ప్రవర్తిస్తున్నారని వారు క్రీడలు ఇతర సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడానికి కూడా అనుమతించడం లేదని భద్రాద్రి కొత్తగూడెం లోని మెడికల్ కాలేజీ ఎదుట, కలెక్టరేట్ ఎదుట వైద్య కళాశాల విద్యార్థినీ,విద్యార్థులు సోమవారం ధర్నా చేశారు. దీనికి సంబంధించి శ్రీమతి ఎస్. ప్రసూన రాణి జడ్పీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధ్యక్షతన విచారణ కమిటీని జిల్లా కలెక్టర్ ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో యు. శ్రీనివాసరావు చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ మరియు కే. సూర్యనారాయణ జిల్లా ఉద్యానవన అధికారి సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ పై ఆరోపణలపై విచారణ జరిపి మార్చ్ 22 సాయంత్రం ఐదు గంటల లోపు నివేదిక అందజేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ఆదేశించారు.



# మార్పు కోసం ఒకసారి యువనాయకుడికి అవకాశం ఇవ్వండి

**-నాయకుడిలా కాదు సేవకుడి లా తోడుంటా డాక్టర్ బోడ అనిల్ కుమార్ మహబూబాబాద్ ఎంపీ స్వతంత్ర అభ్యర్థి**



తరంగాలు/ మహబూబాబాద్
ములుగు పట్టణంలో ఏర్పాటు చేయబడిన మీడియా సమావేశంలో డాక్టర్ బోడ అనిల్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలను ఏడు సెగ్మెంట్లలో ప్రజలు ఎంపీలుగా గెలిపించినారు కనీసం వారు స్థానిక సమస్యల పైన పోరాటం కాదు కదా చట్టసభల్లో స్థానిక సమస్యలను కూడా వివరించలేదన్నారు ఒక డాక్టర్ గా గిరిజన బిడ్డగా ప్రజల కష్టాలను తెలిసినటువంటి వ్యక్తిగా మీ ముందుకు స్వతంత్ర అభ్యర్థిగా మహబూబాబాద్ పార్లమెంటులో పోరాడతానని తప్పక ప్రజా సమస్యల తీరుస్తానని నిరుద్యోగ సమస్యతో బాధపడే యువతి యువకులకు ఉద్యోగ అవకాశాల కల్పనకు కృషి చేస్తానని తనకు అవకాశం ఇస్తే గత ప్రభుత్వాలు చేయలేని ఎన్నో అభివృద్ధి పనులను చేసి చూపిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు అంతేకాకుండా అధికారం కోసం అడ్డదారులు తొక్కే మరియు డబ్బును పోగేసుకునేటువంటి వ్యక్తిగా కాక నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే శక్తిగా తయారవడానికి మీ యొక్క సపోర్టును నాకు అందించాలని ఈ సందర్భంగా వారు కోరారు

## ఖమ్మంలో రెచ్చిపోతున్న

# గంజాయి మాఫియా



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం
ఖమ్మం ప్రాంతంలో టూ టౌన్ పోలీసులు రాపర్తి నగర్ ఏరియా లో రైల్వే అండర్ బ్రిడ్జి క్రింద నలుగురు వ్యక్తులు గంజాయి పొట్లాలతో ఉండగా వారిని ఖమ్మం టు టౌన్ పోలీసులు పట్టుకున్నారు. వారి పేర్లు: 1.శ్రీలం రవి /పోచయ్య, వయస్సు23 ఎరుకుల, కూలీ దానవాయిగూడెం, ఖమ్మం, 2.పెంట్రా వరుణ్ రాజేష్ వయస్సు 19 సం.లు, మందుల, కూలీ , దానవాయిగూడెం, ఖమ్మం, 3.ఇగావే శ్రావణ్ వెంకటేష్, వయస్సు:23 సం.లు, కులం:గోండ్ల, వెడ్డింగ్ ఈవెంట్, బుర్హాన్ పురం, ఖమ్మం, 4.దోతుల సాయి రాఘవేంద్ర గురుమూర్తి, వయస్సు 23 సం.లు, కులం: మాల, స్టూడెంట్, మేకలబండ పార్క్ 2, ఖమ్మం. వీరంతా గత కొంత కాలం నుండి గంజాయి త్రాగడానికి, అమ్మడానికి అలవాటుపడి, అందులో భాగంగా శ్రీలం రవి, పెంట్రా వరుణ్ ఇద్దరు కలిసి వారం రోజుల క్రితం భద్రాచలం అవతల సీలేరు కు వెళ్లి గుర్తు తెలియని వ్యక్తుల వద్ద నుండి సుమారు అర కేజి గంజాయి తీసుకువచ్చి, వారివద్ద మిగిలిన గంజాయిని, పొట్లాలుగా కట్టి గంజాయి పొట్లాలను అమ్మడానికి ప్రయత్నించుచుండగా పోలీసులు నలుగురును పట్టుకొని, నలుగురి వద్ద నుండి సుమారు :10,000/- ల విలువ గల (400) గ్రాముల ఎండు గంజాయి (4) సెల్ ఫోన్స్ లను స్వాధీనపరచుకొని వారిపై కేసు నమోదు చేసి రిమాండు కు తరలించారు.

## జిల్లాలో త్రాగునీటి

# సమస్యలు తలెత్తకుండా చూడాలి

**-జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం
జిల్లాలో త్రాగునీటికి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. మంగళవారం నూతన కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఎంపిడివో, పీఆర్, ఆర్డబ్ల్యుఎస్ ఇంజనీర్లతో త్రాగునీటి సరఫరా పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జలాశయాల్లో నీటి లభ్యత తగ్గుతున్నందున రాబోయే రోజుల్లో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో పట్టణ ప్రాంత పరిధిలో 804 బోర్లు, 151 పంప్ లు పనిచేస్తున్నట్లు, గ్రామీణ ప్రాంత పరిధిలో 1627 బోర్లు, 7199 పంప్ లు అందుబాటులో ఉన్నాయన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా ముందు ముందు ఏ ఏ ప్రాంతాల్లో ఎంత మేర నీటి లభ్యత ఉంటుందో, ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టాల్సిన చర్యలపై కార్యాచరణ చేయాలన్నారు. బోర్ల మరమ్మత్తులు, ఫ్లషింగ్ లు చేయాలని, ప్రయివేటు బావులు, నీటి వనరులు లీజుకు తీసుకోనుట చేయాలని అన్నారు. నీటి వనరులు ఉన్న గ్రామాల్లో సరిపోను ఉన్నది లేనిది చూడాలన్నారు. త్రాగునీటి సరఫరా విషయమై మంజూరు పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. బోర్ వెల్ ఆపరేటర్లు అనుమతి లేకుండా ప్రయివేటు బోర్లు వేస్తే వాల్టా చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. క్రొత్త బోర్ల మంజూరు విషయమై నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని ఆయన అన్నారు. గత సంవత్సరం నీటి ఎద్దడిని ఎదుర్కొన్న గ్రామాలలో సమస్య పునరావృతం కాకుండా చూడాలని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. మిషన్ భగీరథ ఏఇలు క్షేత్ర స్థాయిలో గ్రామాలు తిరిగి త్రాగునీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి సరిచేయాలని అన్నారు. త్రాగునీటి ఎద్దడి కల్గకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, మిషన్ భగీరథ ఎస్ఇ సదాశివ కుమార్, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, జెడ్పి సిఇఓ వినోద్, డిపిఓ హరికిషన్, సిపిఓ శ్రీనివాస్, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మిషన్ భగీరథ ఇఇలు పుష్పలత, వాణిశ్రీ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ



తరంగాలు/మహబూబాబాద్/
మహబూబాబాద్ పట్టణంలో పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు సంక బద్రి నారాయణ తండ్రి (సంక సత్యనారాయణ) అనారోగ్యంతో మరణించగా వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు మరియు ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు తదితరులు నివాళులు అర్పించారు.

# మహారాష్ట్రలోనూ బిఆర్ఎస్‌కు షాక్

**-కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మాణిక్‌రావు కదం రాజీనామా**



తరంగాలు-ముంబై, : బీఆర్ఎస్‌ను కష్టాలు వీడటం లేదు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాజకీయ సమీకరణాలు మారిపోయాయి.ఓ వైపు తెలంగాణలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు ఆ పార్టీని గుడ్‌బై చెబుతుంటే.. పక్క రాష్ట్రం మహారాష్ట్ర లోనూ బీఆర్ఎస్ నేతలు కారు దిగి వేరే పార్టీల్లో చేరుతున్నారు. లోక్‌సభ(ఒనీ ఃూజీశఠజీ) ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైంది. ఈ నేపథ్యంలో ఎన్నికల్లో పోటీపై బీఆర్ఎస్ అధిష్టానం క్లారిటీ ఇవ్వకపోవడంతో బీఆర్ఎస్ నేతలు ఎవరిదారి వారు చూసుకుంటున్నారు.తాజాగా మహారాష్ట్ర కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మాణిక్‌రావు కదం బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. ఆయనతో పాటు పలువురు స్థానిక నాయకులు కారు దిగి వెళ్లిపోతున్నారు. మానిక్‌రావు కదం మహారాష్ట్రలో ప్రముఖ నాయకుడిగా ఉన్నారు. గతంలో కేసీఆర్ టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చి.. జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించారు. మొదటగా మహారాష్ట్రలో పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టారు. దీనిలో భాగంగా మహారాష్ట్రలో పలు పార్టీల నాయకులను బీఆర్ఎస్‌లో చేర్చుకున్నారు. తెలంగానలో బీఆర్ఎస్ ఓటమి చెందటంతో ఆ పార్టీ అధినేత కేసీఆర్ కొంత నిరుత్సాహనికి లోనయ్యారు. ప్రస్తుతం తెలంగాణలోని లోక్‌సభ స్థానాపై గులాబీ బాస్ ఫోకస్ పెట్టారు. దీంతో మహారాష్ట్ర నేతలు కేసీఆర్ వైఖరిపై అసంత?ప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్‌ను వీడిన మాణిక్‌రావు కదం ఎన్సీపీలో చేరారు. గత ఏడాది జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థులు కొంతమేర ప్రభావం చూపించగలిగారు. దీంతో మహారాష్ట్రలో ఇక నుంచి జరగబోయే ఎన్నికల్లో పోటీచేయాలని కేసీఆర్ భావించారు. కాని తెలంగాణలో ఫలితాల తర్వాత గులాబీ బాస్ సైలెంట్ అయినట్లు తెలుస్తోంది.

# మల్లారెడ్డి కాలేజీల్లో ఫీజుల దందా

**-ఐటి దాడులు చేపట్టిన అధికారులు**



తరంగాలు-హైదరాబాద్, : బిఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి కాలేజీల్లో మేనేజ్‌మెంట్ కోటా సీట్లను ఎక్కువ ఫీజుకు యాజమాన్యం అమ్ముకుంటోందనే ఆరోపణలు రావడంతో ఐటి అధికారులు మంగళవారం తనిఖీలు చేపట్టారు. మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్శిటీలో 40 మంది విద్యార్థులను డిటైన్ చేయడంతో సోమవారం అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చేశారు. లాభాపేక్ష కోసం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారంటూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లెక్కల్ని రికార్డుల్లో సక్రమంగా చూపించడం లేదనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఐటి అధికారులు సోదాలు నిర్వహించారు. మేనేజ్‌మెంట్ కోటా సీట్లను ఎంతకు అమ్ముకున్నారనే దానిపై ఐటి అధికారులు ప్రధానంగా ఆరా తీస్తున్నారు. ఏ విద్యార్థి ఎంత ఫీజు కట్టాడనే దానిపై ఫోకస్ పెట్టారు. కాలేజీ రికార్డులను స్వాధీనం చేసుకున్న ఐటి అధికారులు? వాటిని తమ కార్యాలయానికి తీసుకెళ్లారు. ఇప్పటికే కాలేజీ మేనేజ్ మెంట్, సిబ్బందిని ఐటి అధికారులు ప్రశ్నించారు. బంధువుల పేర్లతో ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నట్టు గుర్తించినట్టు సమాచారం. ప్రస్తుతం తనిఖీలు కొనసాగుతున్నాయి.

## పదవ తరగతి పరీక్షా

# కేంద్రాలను సందర్శించిన సిపి



తరంగాలు/హన్మకొండ ప్రతినిధి:
సోమవారం నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కావడంతో పరీక్షలు నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాలను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా హనుమకొండ లోని మార్కజీ హై స్కూల్ లో పరీక్ష కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తుతో పాటు పరీక్షలు సజావుగా జరిగేందుకు అధికారులు తీసుకుంటున్న చర్యలపై పోలీస్ కమిషనర్ పర్యవేక్షంచారు. పరీక్షలను పురస్కరించుకొని పరీక్షలు జరుగుతున్న పరీక్షా కేంద్రాల పరిసరాలపై పోలీసులతో పాటు, ఇన్విజిలెటర్లు దృష్టి పెట్టాలని, సెక్షన్ 144 అమలు లో ఉన్నందున పరీక్షా కేంద్రాల పరిసరాల్లో ప్రజలు గుంపులు ఉండకుండా జాగ్రత్త పడాలని అలాగే అనుమతులు లేకుండా సభలు సమావేశాలు నిర్వహించడం చేయరాదని, ముఖ్యం పరీక్షలు జరుగుతున్న సమయంలో పరీక్షా కేంద్రాల పరిసరాలను నో సెల్ ఫోన్ జోన్ గా పరిగణలోనికి తీసుకుపోవడంతో పాటు పరీక్షా కేంద్రం పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లను మూసి వేయాలని, ముఖ్యంగా సిసి కెమెరాల పనితీరుపై సంబందిత పరీక్షా కేంద్రం అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేశించాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.



# శాసనాత్మక ఆడిట్ కు రికార్డులను సిద్ధపరచాలి



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:**
గ్రామైక్య సంఘాల ప్రతినిధులు, వివో సహాయకులు శాషనాత్మక ఆడిట్ కు రికార్డులను సిద్ధపరచాలని డిఆర్డిఏ సెర్ప్ ఏపీఎం వీర్ల వేణు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని సెర్ప్ కార్యాలయంలో డిఆర్డిఎ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కౌసల్య దేవి ఆదేశానుసారం నేటి నుండి ఈనెల 26 వరకు జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో నిర్వహించే అంతర్గత ఆడిట్ లో భాగంగా వర్ధన్నపేటలో వివో ల ఆడిట్ నిర్వహించామని తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన శాసనాత్మక ఆడిట్ కు అన్ని గ్రామాల్లోని వివోల రికార్డులను సిద్ధపరచాలని గ్రామ సంఘాల సహాయకులను కోరారు. పుస్తక నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే వివో ఏలపై శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు అరుణ, సి బి ఓ ఆడిటర్ సంపత్, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు సీసీలు గోలి కొమురయ్య, రమేష్, అనిల్ ,ఎమ్మెస్సీ రేవతి ,సిస్టం ఆపరేటర్ మురళి, వివో ఏలు సుభద్ర ,శోభ, స్రవంతి, ఆకారపు అనిత, కొండేటి సుమన్, మంజుల కవిత జ్యోతి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 3న జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో రాజ్యాంగ రక్షణ యాత్ర


**- రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్**





**తరంగాలు/ మహబూబాబాద్**
జాతీయ మాల హైదరాబాద్ లో మహానాడు తెలంగాణ రాష్ట స్టీరింగ్ కమిటీ సమావేశం రాష్ట అధ్యక్షులు పిల్లి సుధాకర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అద్యక్షులు పిల్లి సుధాకర్ మాట్లాడుతు మహనీయుల జయంతి మాసోత్సవంలో భాగంగా తెలంగాణ వ్యాప్తంగా ఈ జరగనున్న యాత్ర రాజ్యాంగాన్ని మార్చాలనే శక్తులను నిర్వీర్యం చేయడానికే ఈ యాత్ర మనువాద వారసులను తరిమి కొట్టడానికి బుద్ధి జీవులు ఏకం కావాలి పాత పది జిల్లాలతో కలుపుకొని 28 జిల్లాలల్లో 8 రోజులు ఈ యాత్ర కొనసాగుతుంది ఏప్రిల్ 10 న హైదరాబాద్ లో రాజ్యాంగ రక్షణ ముగింపు సభ తెలంగాణ ప్రభుత్వం రావడంలో మాలల శ్రమకు తగిన ప్రాధాన్యతను ప్రభుత్వంలో కల్పించాలి. ఈ నెల 23 న హైదరాబాద్ లో మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం కలదు ముఖ్య కారకర్తలు అందరు హాజరు కావాలని వారు సూచించారు. ఈ సమావేశం లో జాతీయ ప్రధాన కార్యదర్శి బైరి రమేష్, పొలిట్ బ్యూరో చైర్మన్ అశోద భాస్కర్, రాష్ట ప్రధాన కార్యదర్శి ఉదండపురం సత్యనారాయణ, మేడి అంజయ్య, రాష్ట ఉపాధ్యక్షులు చిప్పల నర్సింగ రావు, రాష్ట్ర కోఆర్డినేటర్ ర్యాఖం శ్రీరాములు, రాష్ట అధికార ప్రతినిధి బ్యాగరి వెంకట స్వామీ, రాష్ట జై బీమ్ సైనిక్ దళ్ కన్వీనర్ ఆసాది పురుషోత్తం, రాష్ట కార్యదర్శి నాయకోటి రవికాంత్,తదితరులు పాల్గొన్నారు.

# జార్ఖండ్ గవర్నర్ కు తెలంగాణ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు



**తరంగాలు /హైదరాబాద్**
జార్ఖండ్ గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌కు..తెలంగాణ గవర్నర్‌గా అదనపు బాధ్య తలను అప్పగించారు. తమిళిసై గవర్నర్ పదవికి రాజీనామా చేయడంతో ఆ బాధ్యతలను రాధాకృష్ణ న్‌కు అప్పగించినట్లు రాష్ట్రపతి భవన్ ఇవాళ ఓ ప్రకటనలో తెలిపింది. తెలంగాణ గవర్నర్ తమి ళిసై రాజీనామాను రాష్ట్రప తి ద్రౌపది ముర్ము ఆమోదిం చారు. పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా కూడా రాధాకృష్ణ న్‌కు అదనపు బాధ్యతలను అప్పగించారు. పూర్తి స్థాయి గవర్నర్లను నియమించే వరకు తెలంగాణ, పుదుచ్చేరి బాధ్యతలను నిర్వర్తించా లని రాధాకృష్ణన్‌ను కోరు తూ రాష్ట్రపతి భవన్ ఓ లేఖ రిలీజ్ చేసింది. బాధ్యతలు స్వీకరించిన క్షణం నుంచి నియామకం అమలులోకి వస్తుందని రాష్ట్రపతి భవన్ ఆ రిలీజ్‌లో తెలిపింది...

# మెట్టు సాయి కుమార్ ను కలిసిన టుంగుటూరి రాజేష్ ఖన్నా



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**
హైదరాబాద్ గాంధీ భవన్ లో తెలంగాణ రాష్ట్ర మత్స్యపారిశ్రామిక సహకార సంఘాల సమాఖ్య ఛైర్మెన్ గా నియామకమైన మెట్టు సాయి కుమార్ గంగపుత్రను తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరీ అందించారు. అనంతరం తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మాట్లాడుతూ సీఎం ఏనుముల రేవంత్ రెడ్డికి తెలంగాణ గంగపుత్ర సంఘం తరుపున ధన్యవాదములు తెలుపుతూ తెలంగాణలో సంప్రదాయ మత్యకార గంగపుత్రులకు మాత్రమే మత్య పారిశ్రామిక సహకార సంఘాలలో సభ్యత్వాలు కల్పించే విధముగా రాష్ట్ర ప్రభుత్వము నుండి ప్రత్యేక ఉతర్వులు వచ్చే విధంగా మెట్టు సాయి కుమార్ గంగపుత్ర కృషి చేస్తూ నిరుపేద గంగపుత్రుల అభ్యున్నతికి కృషి చేయలని కోరారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పలు డివిజన్ల నుండి సుమారు 100 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు తాళ్లపల్లి చిన్నా ఆధ్వర్యంలోపెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు.మంగళవారం రోజున తాళ్లపల్లి చిన్నా ఆధ్వర్యంలో విశాల్ భవన్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయకపోవడం, బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి మొన్నటి ఎన్నికల వరకు ప్రజలను మోస పూరిత మాటలతో మభ్యపెడుతూ కాలం వెల్లదీశారని అన్నారు.పార్టీలో చేరిన కార్యకర్తలందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ నాయకులు ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీతోనే ప్రజాపాలన సాధ్యమని తెలిసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బిఆర్ఎస్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి వేలుపుల జాన్ వెస్లీ,తాళ్లపల్లి చిన్న,గిరబోయిన శ్యామ్,పులిశేరు అరుణ్ కుమార్, మున్నా,పసునూరి మనోహర్, తదితరులు చేరారు.

# బాధిత కుటుంబానికి ఆర్ధిక సహాయం అందించండి

**-సామాజిక కార్యకర్త రాజారపు రాజ్ కుమార్,జిఎంపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి నల్లబెట్ట చిన్న రాజు...**



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట**
ఐనవోలు మండల కేంద్రంలోని ప్రభుత్వ స్కూల్ లో చాలా కాలంగా జీవనం సాగిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన వాకిటి కొమురయ్య అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు.విషయం తెలుసుకున్న సామాజిక కార్యకర్త రాజారపు రాజ్కుమార్, మండల ప్రధాన కార్యదర్శి నల్లబెట్ట చిన్న రాజు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాకిటి కొమురయ్య కు స్వంత ఇల్లు కూడా లేదని,ప్రభుత్వ పాఠశాలలో జీవనం సాగిస్తున్నారు.కావున మృతుడి భార్య వాకిటి అనసూర్య,కుమారుడు వాకిటి సంపత్ రెడ్డి కుటుంబాన్ని ఎవరైనా దాతలు మానవ దృక్పథంతో ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించాలని,ఎవరైనా దాతలు విరాళాలు అందిస్తే బాధిత కుటుంబానికి అందచేయడం జరుగుతుందని తెలిపారు.

# చెక్ పోస్ట్ ను సందర్శించిన సిపి



**తరంగాలు/హన్మకొండ ప్రతినిధి:**
ఎన్నికల తేదీలను ఎన్నికల కమిషన్ ప్రకటించడంతో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎన్నికల నిబంధనల అమలులో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో చెక్ పోస్ట్ ఏర్పాటుకు పోలీసులు సిద్దమైనారు. ఇందులో భాగంగా నర్సంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోనీ మహేశ్వరం వద్ద పోలీసులు ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్ట్ ను పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సందర్శించ్చారు. ఈ సందర్భంగా చెక్ పోస్ట్ ఏర్పాట్లతో పాటు, తనిఖీలు నిర్వహించాల్సిన తీరును పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు.

# సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిభా పూలే కు భారతరత్న ప్రకటించాలి

**- టీ ఎస్ ఎస్ ఏ. డిమాండ్.**



**తరంగాలు //ఖమ్మం టౌన్ //**
ఏప్రిల్ 11 న జయంతి సందర్భంగా కరపత్రలను ఆవిష్కరించిన...అంబేద్కర్ యువ జన సంఘం. తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్.

**-రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దమళ్ళ సత్యనారాయణ**

మహాత్మజ్యోతిభా పూలే జయంతి ని పూరష్కరించుకొని మహనీయుల జయంతి కరపత్రలను విద్యార్థుల సమక్షంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దమళ్ళ సత్యనారాయణ ఆవిస్కరించారు. అనంతరం మాట్లాడుతూ సంక్షేమ శాఖ కు మంత్రి ని కేటీంచకపోవటం చాలా దారుణం సంక్షేమ హాస్టల్ డైట్ బిల్లులు వెంటనే విడుదల చేసి హాస్టల్స్ ను విద్యార్థులను కాపాడాలని వారు తెలిపినారు మహనీయుల జయంతులను, మార్చి నుండి ఏప్రిల్ 14 వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుపుకోవాలని బహుజనులకి పిలుపు నిచ్చారు. అంబేద్కర్ యూవజన సంఘం తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా మండల గ్రామా లలోనూ పెద్ద ఎత్తున నిర్వహించాలాని తెలిపారు.తోరలో రాష్ట్ర ఫౌండర్ మహేష్ మరియు వేమూరి అజయ్ రాష్ట్ర మంతటా పర్యటించి అన్ని జిల్లా మండల కేంద్ర లలో కరపత్రలను ఆవిష్కరించి రాబోయే రోజులలో పూలే అంబేద్కర్ ల జయంతులను గడప గడపకు తీసుకోని పోవాలని వారు తెలిపారు. విద్యార్థులు ఉద్యోగులు నీరంతరం పూలే అంబెద్కర్ కాన్షిరాం ల చరిత్రను ప్రచారంలో వుంచాలని అప్పుడే నూటికి తొంబై శాంతం జనాభా ఉన్న వారికీ నాయ్యం జరుగుతుందని దమళ్ళ తెలిపారు.

# ప్రతి వాహనాన్ని ముమ్మరంగా తనిఖీ చేయాలి





**తరంగాలు /మరిపెడ** పార్లమెంట్ ఎన్నికల కోడ్ వెలువడిన నేపథ్యంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ద్వారా ప్రతి వాహనాన్ని ముమ్మరంగా తనిఖీ చేయాలని డీఎస్పీ సురేష్ అన్నారు. మంగళవారం మరిపెడ మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ని డీఎస్పీ సురేష్ తనిఖీ నిర్వహించారు. అనుమానస్పదంగా డబ్బులు బంగారం విలువైన వస్తువులతో ప్రయాణం చేస్తున్న వారు తగిన రసీదులు చూపించాలన్నారు. సీఐ హత్తి రామ్ నాయక్ ఎస్సై తహేర్ బాబా ఉన్నారు.

# గురుకుల ప్రవేశ పరీక్ష దరఖాస్తుకు చివరి తేదీ మార్చి 23



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలు,తెలంగాణ గిరిజన సంక్షేమ విద్యాలయాల్లో ఆరు,ఏడు, ఎనిమిది, తొమ్మిదవ తరగతిలో మిగిలిన సీట్లకు భర్తీ చేయుటకు 2024-25 విద్యా సంవత్సరంకు గాను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యార్థులందరూ అర్హులు అని వరంగల్ వెస్ట్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఏ హేమలత ప్రకటనలో తెలిపారు.ఇట్టి ప్రవేశ పరీక్ష దరఖాస్తుకు చివరి తేదీ మార్చి 23 వరకు ఉన్నట్లు ఆమె తెలిపారు.ఈ ప్రవేశ పరీక్ష తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సూచించిన పరీక్షా కేంద్రాల్లో ఏప్రిల్ 21న ఆదివారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఈ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రవేశ పరీక్ష పూర్తి వివరాలకు సంబంధించి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల వెబ్సైట్ లో వివరాలన్నీ ఇవ్వబడినవి కావున ఇట్టి సదవకాశాన్ని విద్యార్థులందరూ వినియోగించుకుని ప్రవేశ పరీక్షకు హాజరు కావాలని ప్రిన్సిపల్ హేమలత తెలిపారు

# రిజర్వాయర్లలో సరిపడా నీటినిల్వలు

-తాగునీటికి ధోకా లేకుండా చర్యలు
-అవసరమైన చోట్ల మరమ్మత్తులు చేపట్టాలి
-అధికారులను ఆదేశించిన సిఎస్ శాంతికుమారి
-పకడ్బందీగా పది పరీక్షల నిర్వహణకు సూచనలు



హైదరాబాద్,మార్చి19(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలోని రిజర్వాయర్లలో సరిపడా నీరు ఉన్నందున ప్రస్తుత వేసవి కాలంలో తాగునీటి అవసరాలకు ఏవిధమైన ఇబ్బందులు లేవని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి స్పష్టం చేశారు. రాష్ట్రంలో తాగునీటి సరఫరా పరిస్థితులపై సంబంధిత శాఖల అధికారులతో మంగళవారం ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి దాన కిషోర్, పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా, నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, పంచాయతీ రాజ్ కమీషనర్ అనితా రామచంద్రన్, జీ.హెచ్.ఎం.సి కమిషనర్ రోనాల్డ్ రోస్, మున్సిపల్ శాఖ డైరెక్టర్ దివ్య, మిషన్ భగీరథ ఈ.ఎన్.సి. కృపాకర్ రెడ్డి తదితర అధికారులు ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా సి.ఎస్ మాట్లాడుతూ, యుద్ధప్రాతిపదికన మరమత్తులు చేపట్టి తాగునీటి సరఫరాను నిర్విరామంగా కొనసాగించాలని ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్ లోనూ సరిపడా నీటిని అందిస్తున్నామని, ఎవరైనా అదనపు వాటర్ ట్యాంకులు కోరితే వాటిని కూడా అందిస్తున్నామని స్పష్టం చేశారు. మంచినీటి సరఫరా విషయంలో ఏవిధమైన ఆందోళనలు అవసరం లేదని అన్నారు. ఈ సందర్బంగా రాష్ట్రంలోని అన్ని రిజర్వాయర్లలో నీటి లభ్యత, వేసవి కాలంలో తాగునీటి సరఫరాకు తీసుకున్నచర్యలపై సంబంధిత శాఖల కార్యదర్శులతో సమీక్షించారు. ఇటీవల ముగిసిన ఇంటర్ పరీక్షల స్పూర్తితో ప్రస్తుతం జరుగుతున్న పదవ తరగతి పరీక్షలను విజయవంతంగా నిర్వహించాలని సి.ఎస్. తెలిపారు పదవ తరగతి పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. డీజీపీ రవీ గుప్తా, విద్య శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం, విద్య శాఖ కమిషనర్ దేవసేనలు ఈ టెలికాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్బంగా సి.ఎస్ మాట్లాడుతూ, ఎస్.ఎస్.సి పరీక్షలు మొదలై రెండు రోజులు అయ్యాయని, మిగిలిన పరీక్షలను కూడా ఏ విధమైన ఇబ్బందులు కలుగకుండా నిర్వహించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లో ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లు అనుమతించేది లేదని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించడం తోపాటు ప్రతీ కేంద్రం వద్ద కనీసం ఒక కానిస్టేబుల్ లేదా హోమ్-గార్డును నియమించినట్టు తెలిపారు. పరీక్ష పేపర్లను తేవడం తిరిగి పోస్టాపీసీలు తీసుకెళ్లేటప్పుడు తగు బందోబస్తు ఉండాలని పేర్కొన్నారు. ఈవిషయంలో విద్యా శాఖ, పోలీస్ అధికారులు తగు సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఇటీవల ముగిసిన ఇంటర్ పరీక్షలను విజయ వంతంగా నిర్వహించడం పట్ల జిల్లా కలెక్టర్లను, అధికారులను సి.ఎస్ అభినందించారు.

# కెసిఆర్ సారథ్యంలోనే పనిచేస్తాం

-పార్టీ మారపు ప్రచారంపై మండిపడ్డ ఎర్రబెల్లి
-ఆకురాలే కాలమన్న మాజీ ఎమ్మెల్యే వినయ్



తరంగాలు-వరంగల్, : కేసీఆర్ సారథ్యంలో పార్టీ కోసం ఒక సైనికుడిగా పనిచేస్తానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. తాను పార్టీ మారుతున్నట్లు జరుగుతున్నట్లుగా దుష్ప్రచారం జరుగుతోం దని కొట్టిపారేశారు. తనకు పార్టీ మారే ఉద్దేశం లేదన్నారు. బీజేపీలోకి వెళ్తున్నట్లు కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని..బీఆర్ఎస్ కార్యకర్తలను తప్పుదోవ పట్టించేందుకు ఇలా ప్రయత్నిస్తు న్నారని చెప్పారు. క్యాడర్ అవన్నీ నమ్మవద్దని ఎర్రబెల్లి సూచించారు. ఆనాడు వైఎస్సార్ ఎన్నో ఇబ్బందులు పెట్టిన తాను పార్టీ మారలేదని చెప్పారు. ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్రావు ఫోన్ ట్యాపింగ్ కేసుపై ఎర్రబెల్లి స్పందించారు. అసలు ప్రణీత రావు ఎవరో కుడా తెలియదన్నారు. నా పేరు చెప్పాలని ప్రణీత రావు మీద అధికారులు ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు. బిజినెస్, ల్యాండ్ దందాలు, తప్పుడు పనులు చేసే నాయకులు అధికార పార్టీలోకి పోతున్నారని ఎర్రబెల్లి విమర్శించారు. కాంగ్రెస్ వంద రోజుల పాలన ఫెయిల్ అయిందని ప్రజలు అనుకుంటున్నారని ఎర్రబెల్లి చెప్పారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటిలు అమలు చేయలేదని.. ఎన్నికల కోసమే డ్రామా చేశారని ఆరోపించారు. కనీసం కేసీఆర్ పెట్టిన పథకాలు కూడా అమలు చేయట్లేదని విమర్శించారు. మాయ మాటలు చెప్పడం, మోసాలు చేయడం సీఎం రేవంత్ రెడ్డికి అలవాటేనని ఎర్రబెల్లి.అన్నారు. మండే వేసవిలో కూడా చెరువులు నింపిన మహానుభావుడు కేసీఆర్ అని ఎర్రబెల్లి కొనియాడారు. నాయకులు పోయినంత మాత్రాన ఏమి కాదని.. కార్యకర్తలు దైర్యంగా ఉండాలన్నారు. కార్యకర్తలు మీద తప్పుడు కేసులు పెడితే తాము పోలీస్ స్టేషన్ లో కూర్చుంటామని భరోసా ఇచ్చారు. రాజకీయాల్లో గెలుపు, ఓటములు సహజమన్న ఎర్రబెల్లి... ఎన్టీఆర్ లాంటి నాయకునికి కూడా ఓటమి తప్పలేదని గుర్తుచేశారు. బీఆర్ఎస్ నుంచి ఇతర పార్టీలకు వెళ్లే నాయకులపై బీఆర్ఎస్ నేత దాస్యం వినయ్ భాస్కర్ విమర్శలు గుప్పించారు. కేసీఆర్ ఫోటోతో గెలిచిన నాయకులు ఇప్పుడు పార్టీ మారుతున్నారని విమర్శించారు. పార్టీ మారిన నాయకులతో క్యాడర్ పోవట్లేదని చెప్పారు. పచ్చని చెట్టుకు ఎండిపోయిన ఆకులు రాలిపోయినట్టు పోతున్నారని అన్నారు. మళ్ళీ చెట్టు చిగురిస్తుంది, కాయలు కాస్తాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎండి పోయిన పొలాలు, కాలిపోతున్న మోటార్లు కనిపిస్తున్నాయని వినయ్ ఆరోపించారు. ప్రజల పక్షాన పోరాడుతామని తెలిపారు. రాష్ట్రంలోని చోటా భాయ్, కేంద్రంలోని బడా భాయ్ కలిసి కేసీఆర్ మీద కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. తాను ఫుల్ టైం పొలిటీషియన్ అని తనకు ఎలాంటి వ్యాపారాలు లేవని చెప్పారు. పార్ట్ టైం పొలిటీషియన్ లు పార్టీ మారిన వచ్చే నష్టం ఏం లేదని దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు.

# కెసిఆర్ లక్ష్యంగా రాజకీయ కుట్రలు

-కవిత అరెస్ట్ ఉద్దేశ్యం ఇదే కనిపిస్తోంది
-మాజీమంత్రుల విమర్శలు



తరంగాలు-హైదరాబాద్ :బ్యాంక్‌లకు లక్షల కోట్లు ఎగ్గొట్టి విదేశాలకు పారిపోయిన వారిని వదిలి కేవలం రాజకీయ కక్షతో కెసిఆర్‌ను అణచివేయాలన్న కుట్రతోనే కవితను అరెస్ట్ చేశారని మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ టార్గెట్‌గానే ఇవన్నీ జరుగుతున్నాయన్నారు. అధికారంలో ఉన్నామని భయ బ్రంతులకు గురిచేసి పార్టీలో చేర్చుకుంటామంటే కుదరదన్నారు. అసమానతలు, అణిచివేత ఉన్నందునే నక్సల్ బరి నుంచి తెలంగాణ ఉద్యమం వరకు పుట్టుకొచ్చాయని చెప్పుకొచ్చారు. ఈ గడ్డపై మరో ఉద్యమం పుట్టడం ఖాయమన్నారు. అన్ని వర్గాలను కడుపులో పెట్టుకుని కాపాడుకుంది కేసీఆర్ మాత్రమే అని శ్రీనివాస్‌గౌడ్ స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి విర్రవీగే మాటలు మానుకోవాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వ్యాఖ్యలు చేశారు. గత సీఎం కేసిఆర్ తప్పు చేసినట్లు చెప్పడం మూర్ఖత్వమన్నారు. ఎంక్వైరీల పేరుతో గత పథకాలు ఎగ్గొడుతున్నారన్నారు. దళిత బంధు, గొర్రెల పంపిణీ ఆపేశారని మండిపడ్డారు. ఇస్తరో ఇవ్వరో ఆ వర్గాలకు సమాధానం చెప్పాలన్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా సీఎం చిల్లరగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి భాషపై క్రిమినల్ కేసుపెట్టి జైల్‌కు పంపాలని కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేశారు.

# ఢిల్లీ మద్యం కేసులో వందకోట్లు


-ఇడి ప్రకటనపై ఆప్ తీవ్ర అభ్యంతరం

తరంగాలు-న్యూఢిల్లీ, : దిల్లీ మద్యం విధానంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విడుదల చేసిన పత్రికా ప్రకటనపై ఆమ్ ఆద్మీ పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. లోక్‌సభ ఎన్నికల ముందు తమ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే ఇలాంటి ఆరోపణలు చేస్తోందని దుయ్యబట్టింది. ఈ దర్యాప్తు సంస్థ భాజపా పొలిటికల్ వింగ్‌లా పనిచేస్తోందని మండిపడింది. 2021-22 దిల్లీ మద్యం విధాన రూపకల్పన, అమలు ద్వారా ప్రయోజనాలు పొందడానికి భారాస ఎమ్మెల్సీ కవిత, అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోదియా తదితరులు కుట్ర పన్నారని ఈడీ తమ ప్రకటనలో వెల్లడించింది. ఈ ప్రయోజనాలకు ప్రతిఫలంగా ఆ పార్టీ నేతలకు రూ.100 కోట్లు చెల్లించడంలో కవిత భాగస్వామి అయ్యారని పేర్కొంది. ఈ సందర్భంగా ఆప్ నేతలు మనీశ్ సిసోదియా, సంజయ్‌సింగ్ అరెస్టు విషయాన్ని ఇందులో ప్రస్తావించింది. దీనిపై ఆమ్ ఆద్మీ పార్టీ తీవ్రంగా స్పందించింది. 'గతంలోనూ ఈడీ ఇలాంటి అవాస్తవ ప్రకటనలు విడుదల చేసింది. ఈ కేసులో 500లకు పైగా సోదాలు జరిపినా.. వేల మంది సాక్ష్యులను విచారించినా దర్యాప్తు సంస్థకు అక్రమంగా ఉన్నట్లు నిరూపించేలా ఒక్క రూపాయి కూడా లభించలేదు. చిన్న సాక్ష్యాన్ని కూడా రికవరీ చేయలేదు. అందుకే విసుగెత్తిపోయి ఇలాంటి ఆరోపణలు చేస్తోంది. తాజాగా విడుదల చేసిన ప్రకటనలో ఒక్క కొత్త విషయం లేదు. ఇవన్నీ చూస్తుంటే కేసులో తటస్థ దర్యాప్తు విధానాన్ని వదిలేసి.. భాజపాకు పొలిటికల్ వింగ్‌లా ఈడీ పనిచేస్తున్నట్లు అనిపిస్తోంది. ఎన్నికల ముందు కేజ్రీవాల్, మనీశ్ సిసోదియా ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నారు' అని ఆ పార్టీ మండిపడింది




# దమ్ముంటే లోకల్ అభ్యర్థిని నిలబెట్టాలి

-సిఎం రేవంత్‌కు ఈటెల సవాల్



తరంగాలు -హైదరాబాద్, : సిఎం రేవంత్ రెడ్డికి నిజంగా దమ్ముంటే మల్కాజిగిరి ప్రాంతం వాడినే ఎంపీ అభ్యర్థిగా నిలబెట్టాలని, బయటివాడిని నిలబెడితే నీ సంగతి చెప్తా అని బిజెపి ఎంపి అభ్యర్థి ఈటల రాజేందర్ హెచ్చరించారు. మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన ఓ సమావేశంలో ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. మల్కాజ్‌గిరితో ఈటలకు ఏం సంబంధం అని రేవంత్ అంటుండు. మరి నీకేం సంబంధం రేవంత్. ఒక ఛాలెంజ్ వేస్తున్నా.. నీకు దమ్ముంటే ఈ ప్రాంతం వాడిని మల్కాజ్‌గిరిలో పోటీ చేయించు. ఈ ప్రాంతంతో సంబంధం ఏంటని అంటున్నావు కదా.. నీకు నిజంగా దమ్ముంటే ఈ ప్రాంతం నుంచి ఒక ఎంపీ అభ్యర్థిని నిలబెట్టు. బయటి వ్యక్తిని నిలబెడితే నీ సంగతి చెప్తాం. రేవంత్‌కు దమ్ము లేదు. అభ్యర్థి కోసం వెతుకుతుండు. రూ. 200 కోట్లు ఖర్చు పెట్టేటోడు కావాలట. ఈటల రాజేందర్‌ను తట్టుకోవాలంటే రూ. 400 కోట్లు ఖర్చు పెట్టేతోడు కావాలి అని ఈటల పేర్కొన్నారు.

# నన్ను గెలిపించండి.. మీ గొంతుకనైతా

-వరంగల్ బిఆర్ఎస్ అభ్యర్థి కడియం కావ్య



తరంగాలు-వరంగల్, : వరంగల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా తనను గెలిపించమని ప్రజలందరిని కోరుకుంటున్నట్లు ఎంపి అభ్యర్థి కడియం కావ్య కోరారు. తనను గెలిపిస్తే మీ అందరి గొంతుకగా నేను ఢిల్లీలో మాట్లాడుతాను అని ఎంపీ అభ్యర్థి కడియం కావ్య తెలిపారు. వరంగల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కడియం కావ్య మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం ఏర్పడిన పార్టీ బీఆర్ఎస్. బీజేపీ కొత్తగా వచ్చిన పార్టీ కాదు.. గత పదేండ్ల నుంచి తెలంగాణకు అన్యాయం చేస్తూనే వస్తోంది. కాంగ్రెస్, బీజేపీకి చెందిన ఎంపీలు వారి నాయకత్వం ప్రకారం నడుచుకుంటారు. వారికి వేరే ప్రయోజనాలు ఉంటాయి. కానీ బీఆర్ఎస్ నాయకుడు కేసీఆర్‌కు మాత్రం వేరే ప్రయోజనాలు లేవు. ఆయన కేవలం రాష్ట్రం కోసం పోరాడారు. తెలంగాణను సాధించారని కడియం కావ్య తెలిపారు. బిఆర్ఎస్‌కు తెలంగాణ ప్రయోజనాలే ముఖ్యమని అన్నారు. ఇది గమనించి తనను గెలిపించాలని ఆమె కోరారు

# వీధికుక్కల బీభత్సం

-ఒకేరోజు ఏడుగురు చిన్నారులపై దాడి



తరంగాలు-నాగర్‌కర్నూలు, రాష్ట్రంలో వీధికుక్కల స్వైర విహారం చేస్తున్నాయి. మనుషులు, పశువులపై దాడి చేస్తూ బీభత్సం సృష్టిస్తున్నాయి. తాజాగా నాగర్‌కర్నూలు జిల్లాలో వీధి కుక్కలు ఒక్క రోజే ఏడుగురుచిన్నారులపై దాడి చేశాయి. గాయపడిన చిన్నారులను హాస్పిటల్స్‌లో చేర్పించారు. కాగా, అధికారులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుక్కలు ఎప్పుడు ఎవరిపైనా దాడి చేస్తాయోనని భయాందోళనలకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధి కుక్కల కట్టడికి చర్యలు తీసుకుకోవాలని కోరుతున్నారు..

# పవీణ్ రావు వ్యవహారంలో కూపీ లాగుతున్న పోలీసులు



తరంగాలు-హైదరాబాద్: గత కొన్ని రోజులుగా తెలంగాణలో ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్ రావు ఫోన్ ట్యాపింగ్ కేసు సంచలనం సృష్టిస్తోంది. విచారణలో తవ్వే కొద్దీ విషయాలు బయటపడుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో కీలక నేతల ఫోన్లు ట్యాపింగ్ చేసిన ప్రణీత్ రావు.. ఇప్పటికే హార్డ్ డిస్కులను ఎత్తుకెళ్లిన సంగతి తెలిసిందే.. ట్యాపింగ్ డివైస్ మొత్తాన్ని ప్రణీత్ రావు ధ్వంసం చేసినట్లు విచారణలో అధికారులు గుర్తించారు. డివైస్ ని ధ్వంసం చేసి అందులో హార్డ్ డిస్క్ మొత్తాన్ని పగలగొట్టినట్లు నిర్ధారించారు. అడవిలో పడేసిన పలు డివైజ్ లను స్వాధీనం చేసుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు ప్రణీత్ రావు వెనకాల మీడియా సంస్థ యజమాని ఉన్నట్లు అనుమానిస్తున్నారు. ఒక మీడియా సంస్థ యజమాని ఇచ్చిన నెంబర్లను ప్రణీత్ రావు ట్యాప్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఆ మీడియా సంస్థ యజమాని దగ్గర ఒక సర్వర్ పెట్టినట్లు అనుమానిస్తున్నారు. బిఆర్ఎస్ కీలక నేత ఆదేశాలతో వరంగల్, సిరిసిల్లలో సర్వర్లు ఏర్పాట్లు చేసినట్లు గుర్తించారు పోలీసులు.

## శరద్ పవార్‌కు సుప్రీంలో ఊరట


### -బూర ఊదుతున్న గుర్తుకు అనుమతి



తరంగాలు-న్యూఢిల్లీ,
: లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకు 'ఎన్‌సీపీ-ఎస్‌సీపీ' పేరుతో పాటు 'మనిషి ఊదుతున్న తుర్రా' చిహ్నాన్ని ఉపయోగించుకోవచ్చని.. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీకి చెందిన శరద్ పవార్ వర్గానికి సుప్రీంకోర్టు మంగళవారం అనుమతి ఇచ్చింది. ఆ చిహ్నాన్ని శరద్ పవార్ వర్గానికి చెందిన ఎన్నికల చిహ్నంగా రిజర్వ్ చేయాలని భారత ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ఆ గుర్తును ఏ ఇతర పార్టీకి లేదా అభ్యర్థికి కేటాయించరాదని స్పష్టం చేసింది. ఇదే సమయంలో.. ఎన్‌సీపీ వ్యవస్థాపకుడు శరద్ పవార్ పేరుని గానీ, ఫోటోలను గానీ ఎన్నికల ప్రచారంలో ఉపయోగించకుండా అజిత్ పవార్ వర్గాన్ని అత్యున్నత న్యాయస్థానం నిషేధించింది. అలాగే, గడియారం గుర్తుకు సంబంధించిన వివాదాస్పద అంశాన్ని ప్రస్తావిస్తూ.. ఈ గడియారం గుర్తు 'కోర్టులో పరిశీలనలో ఉందని' పబ్లిక్ నోటీసు జారీ చేయాలని అజిత్ పవార్ వర్గాన్ని కోర్టు చెప్పింది. ఇంగ్లీష్, హిందీ, మరాఠీ భాషల్లో ఈ నోటీసులు ఇవ్వాలని.. అన్ని ప్రచార ప్రకటనల్లో కూడా ఆ అంశాన్ని ప్రస్తావించాలని సూచించింది. అంతకుముందు.. అజిత్ పవార్ వర్గాన్ని నిజమైన ఎన్‌సీపీగా ప్రకటిస్తూ ఎన్నికల కమిషన్ ఇచ్చిన నిర్ణయంపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఇదిలావుండగా.. రాజకీయ ప్రయోజనాల కోసం పేరు, ఫోటోలను దుర్వినియోగం చేస్తున్నారంటూ శరద్ పవార్ వర్గం గతవారం పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీనిపై అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సీపీకి సుప్రీంకోర్టు గట్టి షాక్ ఇచ్చింది. ప్రత్యేకంగా పార్టీ ఉన్నప్పుడు శరద్ పవార్ ఫొటోను ఎందుకు వినియోగిస్తున్నారని అజిత్ వర్గాన్ని కోర్టు ప్రశ్నించింది. సొంత పార్టీ గుర్తింపుతో ముందుకు వెళ్ళాలని సూచించింది. శరద్ పవార్ పేరు, చిత్రాలను ఉపయోగించబోమని హామీ ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. ఈ కేసు విచారణలో భాగంగానే తాజాగా శరద్ పవార్ వర్గానికి సుప్రీంకోర్టు కొత్త చిహ్నాన్ని జారీ చేసింది.

# అధికారం పోయేముందు హత్యా రాజకీయాలు


### -ఎన్నికల సంఘం వెంటనే జోక్యం చేసుకోవాలి
### -టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు



తరంగాలు-అమరావతి, : రాష్ట్రంలో రాజకీయ హింస, శాంతి భద్రతలపై ఎలక్షన్ కమిషన్ తక్షణమే దృష్టి పెట్టాలని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కోరారు. మరో 50 రోజుల్లో కుర్చీ దిగి ఇంటికి పోయే ముందు కూడా జగన్ హింసా రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని చంద్రబాబు మండిపడ్డారు. గిద్దలూరులో టీడీపీ కార్యకర్త మూలయ్య, నంద్యాలలో ఇమామ్ హుస్సేన్ హత్యలను అధినేత ఖండించారు. గిద్దలూరు లో టీడీపీ కార్యకర్త మూలయ్య, నంద్యాలలో ఇమామ్ హుస్సేన్ హత్యలపై టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... ఎన్నికల వేళ వైసీపీ మరింత రాజకీయ హింసకు దిగుతోందని అన్నారు. ఓటమి భయంతో తీవ్ర నైరాశ్యంలో ఉన్న వైసీపీ మూకలు టీడీపీ కార్యకర్తలపై (ఽఆఖ ంఇబితిలతిబబిబ) దాడులు చేస్తున్నాయని ఆరోపించారు. 'ప్రజాగళం' సభకు వచ్చారన్న కారణంతో గిద్దలూరు నియోజకవర్గం, గడికోటకు చెందిన మూలయ్యను గొడ్డళ్లతో నరికి దారుణంగా చంపేశారన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గం, చాగలమర్రిలో ఇమామ్ హుస్సేన్ అనే 21 ఏళ్ల యువకుడిపై కత్తులతో దాడి చేసి బలి తీసుకున్నారని అన్నారు. మాచర్లలో టీడీపీ కార్యకర్త సురేష్ కారును తగలబెట్టారని తెలిపారు. ఈ మూడు ఘటనలపై పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని టీడీపీ చీఫ్ డిమాండ్ చేశారు. వైసీపీ గూండాల హత్యా, ఫ్యాక్షన్ రాజకీయాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బాధిత కుటుంబాలకు టీడీపీ అండగా ఉంటుందన్నారు. ప్రకాశం జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి, నంద్యాల ఎస్పీ రఘువీర్ రెడ్డి, పల్నాడు ఎస్పీ రవిశంకర్ రెడ్డి వైసీపీకి అత్యంత అనుకూలమైనవారే అని చెప్పుకొచ్చారు. వైసీపీ నేతలతో సన్నిహిత సంబంధాలున్న ముగ్గురు ఎస్పీల అండ చూసుకునే వైసీపీ గూండాలు చెలరేగుతున్నారన్నారు. కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో ఎన్నికల కమిషన్ కూడా రాష్ట్రంలో శాంతి భద్రతలపై తక్షణం దృష్టి సారించాలని కోరారు. ఎన్నికల ముంగిట పెచ్చురిల్లుతున్న రాజకీయ హింస, శాంతి భద్రతల పరిస్థితిపై సమీక్షించి తగు చర్యలు తీసుకోవాలని చంద్రబాబు నాయుడు కోరారు.

# మా అమ్మను కలిసేందుకు అనుమతించండి

### -ఢిల్లీ కోర్టులో కవిత పిటిషన్




తరంగాలు-న్యూఢిల్లీ, : ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్ట్ అయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రస్తుతం ఈడీ కస్టడీలో ఉన్నారు. ఈ క్రమంలో మా అమ్మను కలిసేందుకు అనుమతించండి అంటూ న్యాయస్థానాన్ని కవిత అభ్యర్థించారు. తల్లితో పాటు కుమారులను కలుసుకునేందుకు కూడా అనుమతించాలని న్యాయస్థానాన్ని కోరారు. ఈ మేరకు రౌస్ అవెన్యూ కోర్టులో కవిత తరపు న్యాయవాదులు మంగళవారం పిటిషన్ దాఖలు చేశారు. కవిత అభ్యర్థనకు న్యాయస్థానం అంగీకారం తెలిపింది. తల్లి శోభ, కుమారులు ఆదిత్య, ఆర్య.. సోదరీమణులు అఖిల, సౌమ్య, వినుత.. సోదరుడు ప్రశాంత్ రెడ్డిలను కలుసుకునేందుకు న్యాయస్థానాన్ని కవిత అనుమతి కోరారు. ఈ క్రమంలో తల్లీ, కుమారులు, కుటుంబసభ్యులను కలిసేందుకు కవితను న్యాయస్థానం అనుమతించింది. అయితే.. ఈడీ కస్టడీకి అనుమతించిన శనివారం రోజు భర్త అనిల్, సోదరుడు కేటీఆర్, బావ హరీష్ రావు, కజిన్ బ్రదర్స్ పి శ్రీధర్, ప్రణీత్ కుమార్, పీఏ శరత్ చంద్రలను కలుసుకునేందుకు కోర్టు అంగీకరించిన విషయం తెలిసిందే. కస్టడీలో ఉన్న ఏడు రోజుల్లో ప్రతి రోజూ సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటల మధ్య బంధువులను కలుసుకునేందుకు కవితకు న్యాయస్థానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయితే ఎక్కువ మందిని కలవడం వల్ల దర్యాప్తుకు ఆటంకం కలుగుతుందని ఈరోజు కవిత తాజా పిటిషన్‌పై విచారణ సందర్భంగా కోర్టు వ్యాఖ్యానించింది. దీంతో ముందుగా అనుమతించిన వారిలో కేటీఆర్ పేరుతో పాటు తల్లి, కుమారులు, సోదరీమణులు అఖిల, సౌమ్య, వినుత, సోదరుడు ప్రశాంత్ రెడ్డి కలిసేందుకు అనుమతించాలని కవిత తరపు న్యాయవాదులు తెలిపారు. దీంతో ఆ మేరకు న్యాయస్థానం అంగీకారం తెలిపింది. ఢిల్లీ మద్యం కేసులో తనను అక్రమంగా అరెస్టు చేశారంటూ కవిత సోమవారం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సర్వోన్నత న్యాయస్థానంలో కేసు విచారణ జరుగుతుండగానే అరెస్ట్ చేశారని పిటిషన్‌లో పేర్కొన్నారు. గతంలో విచారణ సందర్భంగా సమన్లు జారీ చేయబోమని కోర్టుకు ఈడీ తరపు న్యాయవాది చెప్పారని గుర్తు చేశారు. కోర్టు ధిక్కరణకు పాల్పడినట్లు భావించి, ఈడీపై తగిన చర్యలు తీసుకోవాలని కవిత తరపున న్యాయవాది ఆన్‌లైన్ పిటిషన్ దాఖలు చేశారు.


# రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కొత్త జెర్సీ లీక్




రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అభిమానులకు ఇదొక శుభవార్త. ఆర్సీబీ కొత్త జెర్సీ లీక్ అయింది. ఈ జెర్సీని ఆర్సీబీ రివీల్ చేయాల్సి ఉండగా.. జెర్సీ లీక్ అయిపోయింది. ఆర్సీబీ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ సిరాజ్, భారత దిగ్గజ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ కొత్త జెర్సీలో కనిపిస్తున్నారు. కోహ్లీ తన జట్టుతో కలిసి ప్రాక్టీస్ చేస్తున్నాడు. మరోవైపు కోహ్లీ, సిరాజ్‌లు కొత్త జెర్సీ ధరించిన ఫొటో వైరల్ అవుతోంది. ఐపీఎల్ 2024 తొలి మ్యాచ్ చెన్నై-బెంగళూరు మధ్య మార్చి 22న జరగనుంది. ఈ మ్యాచ్‌పై అభిమానుల్లో ఉత్కంఠ నెలకొంది. ఇదిలా ఉంటే.. ట్రోఫీని కూడా ఆర్సీబీ గెలుచుకుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఆర్సీబీపై అభిమానుల్లో అంచనాలు భారీగా పెరిగాయి. ఇంతలో.. ఆర్సీబీ కొత్త జెర్సీ గురించి చర్చ ప్రారంభమైంది. విరాట్ కోహ్లీ, సిరాజ్ ధరించిన జెర్సీలో సగం నీలిరంగు, సగం ఎరుపు రంగులో ఉండడం గమనించవచ్చు. ఇందులో బెంగుళూరు లోగో, ప్రకటనల కోసం అనేక కంపెనీల పేర్లు కూడా ఉన్నాయి. ఆర్‌సీబి జట్టు ఈ జెర్సీ ధరించి ఆడుతుందని ప్రచారం జరుగుతోంది. అయితే దీనికి సంబంధించి అధికారిక సమాచారం ఇంకా రాలేదు. ఐపీఎల్ 2024 ప్రారంభ మ్యాచ్ మార్చి 22న బెంగళూరులోని చిన్నస్వామి క్రికెట్ స్టేడియంలో జరగనుంది. ఈ మ్యాచ్ రాత్రి 8 గంటలకు ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌కు బెంగళూరు నుంచి భారీ సంఖ్యలో ప్రేక్షకులు రానున్నారు. ఒకవైపు డిఫెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ కాగా, మరో వైపు తొలి ఐపీఎల్ ట్రోఫీని గెలుచుకోవాలని కలలు కంటున్న జట్టు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు. ఈ మ్యాచ్ చాలా ఉత్కంఠగా సాగనుంది. బెంగళూరు వెటరన్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ కూడా 2 నెలల తర్వాత తిరిగి వచ్చాడు. దీంతో తొలి మ్యాచ్‌పై అభిమానుల మదిలో ఉత్కంఠ మరింత పెరిగింది. తొలి మ్యాచ్‌లోనే తమ అభిమాన ఆటగాడు విరాట్ కోహ్లిని చూసే అవకాశం అభిమానులకు లభిస్తుంది. ఆర్‌సీబీ పురుషుల జట్టు తొలిసారి ఐపీఎల్ టైటిల్‌ను గెలుస్తుందని బెంగళూరులోని కోట్లాది మంది అభిమానులు ఆశిస్తున్నారు. ఈ సీజన్‌లో మహిళల ప్రీమియర్ లీగ్‌లో బెంగళూరు ఫైనల్లో ఢిల్లీని ఓడించి బెంగళూరు ట్రోఫీని కైవసం చేసుకుంది. ఈ విజయంతో మహిళల జట్టు.. ఆర్సీబీ అభిమానుల 16 ఏళ్ల కలను నిజం చేసింది. ఈ క్రమంలో విరాట్ కోహ్లీ సేన తొలి ఐపీఎల్ ట్రోఫీని కైవసం చేసుకోవాలని ఉవిళ్లూరుతుంది.

# స్పోర్ట్స్

## డ్రెస్సింగ్ రూమ్‌లో అడ్డంగా దొరికిన పాక్ క్రికెటర్



ఆట కంటే ఇతరేతర విషయాల్లోనే ఎక్కువగా వార్తల్లో నిలుస్తున్నారు పాక్ క్రికెటర్లు. ముఖ్యంగా వారి ప్రవర్తన అక్కడి అభిమానులకు తీవ్ర ఆగ్రహం తెప్పిస్తోంది. తాజాగా అలాంటిదే మరొక సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మార్చి 18 (సోమవారం) కరాచీ వేదికగా పాకిస్థాన్ సూపర్ లీగ్ ఫైనల్ మ్యాచ్ జరిగింది. టైటిల్ కోసం ముల్తాన్ సుల్తాన్స్, ఇస్లామాబాద్ యునైటెడ్ జట్లు పోటీ పడ్డాయి. ఈ మ్యాచ్‌లో ఇస్లామాబాద్ యునైటెడ్ బౌలర్ ఇమాద్ వసీమ్ 5 వికెట్లు పడగొట్టి ముల్తాన్ సుల్తాన్ జట్టు బ్యాటర్లకు చెమటలు పట్టించాడు. ఇక్కడి వరకు బాగానే ఉంది కానీ. ఆ తర్వాతే వసీమ్ ప్రవర్తించిన తీరు అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. ఎందుకంటే అతను మ్యాచ్ మధ్యలో స్మోకింగ్ చేశాడు. అది కూడా తోటి క్రికెటర్లు ఉండే డ్రెస్సింగ్ రూమ్ లో. దీనికి సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. క్రికెటర్లు స్మోకింగ్ చేయడం కొత్తేమీ కాదు కానీ పీఎస్ఎల్ ఫైనల్ మ్యాచ్ ఆడుతుండగా డ్రెస్సింగ్ రూమ్‌లో స్మోకింగ్ చేయడం అందరినీ షాక్ కు గురిచేసింది. డ్రెస్సింగ్ రూమ్‌లో ఇమాద్ వసీమ్ నోటి నుంచి పొగ ఊదుతున్నట్లు వీడియోలో స్పష్టంగా కనిపిస్తోంది. అయితే ఇమాద్ సిగరెట్లతో డ్రెస్సింగ్ రూమ్‌కి ఎలా చేరుకున్నాడనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. డ్రెస్సింగ్ రూమ్‌లో ధూమపానం అనుమతిస్తున్నారా? అని మరొక అభిమాని అడిగాడు. ఆట కంటే ఏదీ ఎక్కువ కాదని ఈ విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. తన ప్రవర్తనతో నెగెటివిటీ మూట గట్టుకున్న ఇమాద్ మైదానంలో మాత్రం రెచ్చిపోయాడు. తన ఆల్ రౌండ్ ప్రదర్శనతో ఫైనల్ లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచాడు. మొదట 5 వికెట్లు తీసిన ఇమాద్.. ఆ తర్వాత బ్యాటింగ్ లోనూ రాణించి 17 బంతుల్లో 19 పరుగులు చేసి తమ జట్టును ఛాంపియన్ గా నిలిపాడు. మరి ఇమాద్ స్మోకింగ్ వ్యవహారంపై పీసీబీ ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చూడా

# ఫిట్‌నెస్ పరీక్షలో విఫలమయ్యాడు




ప్రస్తుతం అంతర్జాతీయ టీ 20 క్రికెట్ లో నంబర్ వన్ బ్యాటర్ అంటే ఠక్కున గుర్తుకు వచ్చే పేరు సూర్య కుమార్ యాదవ్. అతను క్రీజులో ఉంటే మైదానంలో ఫోర్లు, సిక్స్‌ల వర్షమే. బంతులు వేయడానికి ఎలాంటి బౌలరైనా వణికపోతారు. అలాంటి సూర్య ఐపీఎల్ లో ఆడితే ముంబై ఇండియన్స్ కు వెయ్యి ఏనుగుల బలం. అయితే ఇప్పుడది సాధ్యమయ్యేల కనిపించడం లేదు. అవునుమీడియా నివేదికల ప్రకారం, సూర్యకుమార్ యాదవ్ తన ఫిట్‌నెస్ పరీక్షలో విఫలమయ్యాడు. పర్యవసానంగాఅతను 2024 కొన్ని మ్యాచ్‌ల నుండి తప్పుకోవడం ఖాయం. గాయం తీవ్రంగా ఉంటే మాత్రం మొత్తం సీజన్‌లోనూ ఆడలేని అవకాశం కూడా ఉంది. ఈ కారణంగానే సూర్య తన సోషల్ మీడియాలో ఖాతాలో హార్ట్ బ్రేకింగ్ ఎమోజీని షేర్ చేశాడని తెలుస్తోంది. సూర్యకుమార్ యాదవ్ ఇటీవల స్పోర్ట్స్ హెర్నియాతో బాధపడ్డాడు, దాని కారణంగా అతను శస్త్రచికిత్స చేయించుకున్నాడు. ఈ శస్త్రచికిత్స తర్వాత, అతను కోలుకునే దశలో ఉన్నాడు. అయితే ఇప్పుడు అతనికి ఐపీఎల్ 2024లోనే ఆడటం కష్టంగా మారింది. క్రిక్‌బజ్ నివేదికల ప్రకారం, సూర్యకుమార్ యాదవ్ మంగళవారం ఫిట్‌నెస్ పరీక్షలో విఫలమయ్యాడు. ఈ ఫిట్‌నెస్ టెస్టులో విఫలమవడంతో జాతీయ క్రికెట్ అకాడమీ అతడిని ఐపీఎల్‌లో ఆడేందుకు అనుమతించలేదు. ఇప్పుడు ఫిట్‌నెస్‌ను నిరూపించుకోవడానికి సూర్యకుమార్ యాదవ్‌కు చివరి అవకాశం ఇవ్వనున్నట్లు వచ్చాయి. సూర్యకుమార్ యాదవ్ తదుపరి ఫిట్‌నెస్ పరీక్ష మార్చి 21న జరగనుంది. అంటే, ముంబై ఇండియన్స్ ప్రారంభ మ్యాచ్‌లలో సూర్యకుమార్ యాదవ్ ఆడటం దాదాపు అసాధ్యం. ఎందుకంటే సూర్య తదుపరి టెస్టులో పాసైనా, ముంబై ఇండియన్స్ అతన్ని వెంటనే మ్యాచ్‌లో బరిలోకి దించదు. సూర్యకుమార్ యాదవ్ ప్రస్తుతం ప్రపంచ నంబర్ 1 టీ20 బ్యాటర్. అంతర్జాతీయ టీ20లో తన బ్యాట్‌తో 4 సెంచరీలు సాధించాడు. అతని సగటు 45 కంటే ఎక్కువ మరియు అతని స్ట్రైక్ రేట్ 170కి మించి ఉంది. లో కూడా ముంబై ఇండియన్స్ మిడిల్ ఆర్డర్‌కు వెన్నెముకగా ఉన్నాడు. ఒకవేళ సూర్యకుమార్ యాదవ్ 2024 నుండి తప్పుకుంటే మాత్రం ముంబై ఇండియన్స్ కు భారీ ఎదురు దెబ్బ తగిలిందనే చెప్పుకోవచ్చు. సూర్య స్థానంలో రీప్లేస్ మెంట్ గా ముంబై ఇండియన్స్ పంజాబ్‌కు చెందిన ఎడమచేతి వాటం బ్యాటర్ నెహాల్ వధేరా కేరళ బ్యాటర్ విష్ణు వినోద్ లను జట్టులోకి తీసుకుంది.

## అథ్లెట్లకు అందుబాటులో 3 లక్షల కండోమ్స్
## కండోమ్స్ పై బ్యాన్ ఎత్తివేత

పారిస్ ఒలింపిక్స్ సమయం దగ్గర పడుతోంది. జూలై నెలలో ఒలింపిక్స్ ప్రారంభం కానుంది. ఇదిలా ఉంటే.. 2024 పారిస్ గేమ్స్ కోసం తాము 'ఇంటిమసీ బ్యాన్'(సాన్నిహిత్యంగా మెలగడం) ఎత్తేసింది. శనివారం ఒలింపిక్ విలేజ్ డైరెక్టర్ లారెంట్ మిచాడ్ మాట్లాడుతూ.. 2024 గేమ్స్ కోసం బ్యాన్‌ని ఎత్తేస్తున్నట్లు తెలిపారు. 14,250 మంది అథ్లెట్లకు 3 లక్షల కండోమ్స్ అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు. మహమ్మారి కారణంగా 2020 టోక్యో ఒలింపిక్స్ సమయంలో క్రీడాకారులు మధ్య శారీరక సంబంధాన్ని నిషేధించింది. సెక్స్‌తో సహా అథ్లెట్లు ఒకరితో ఒకరు శారీరక సంబంధాన్ని పరిమితం చేశారు. కరోనా వ్యాప్తిని అడ్డుకునేందుకు ఈ బ్యాన్ తీసుకువచ్చారు. పారిస్ ఒలింపిక్స్‌లో క్రీడాకారులున సౌకర్యవంతంగా ఉండేలా చూసుకుంటున్నామని మిచాడ్ స్కై న్యూస్‌తో చెప్పారు. ఈ ఏడాది జూలైలో జరగబోతున్న పారిస్ ఒలింపిక్స్‌కి 2.1 బిలియన్ డాలర్లను ఖర్చు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఒలింపిక్స్‌లో కండోమ్ పంపిణీ సంప్రదాయంగా కొనసాగుతోంది. 1988 సియోల్ ఒలింపిక్స్ నుంచి నిర్వాహకులు హెచ్‌ఐవీ ఎయిడ్స్ గురించి అవగాహన కల్పించేందుకు ఇలా గర్భనిరోధక సాధనాలను అందిస్తున్నారు. 2020 ఒలింపిక్స్ సమయంలో 1.50 లక్షల కండోమ్స్ అందచేయబడ్డాయి.



# జోరు మీదున్న నటి కియారా

ఇప్పుడు బాలీవుడ్ లో అగ్ర నటీమణుల్లో స్థానం సంపాదించడానికి ప్రయత్నం చేస్తున్న నటీమణుల్లో కియారా అద్వానీ ఒకరు. రామ్ చరణ్ పక్కన 'గేమ్ చెంజర్' సినిమాలో కథానాయికగా నటిస్తోంది. శంకర్ దర్శకుడు, దిల్ రాజు నిర్మాత. ఈ సినిమా ఒక్క తెలుగులోనే కాకుండా, మిగతా భాషల్లో కూడా విడుదలయ్యే అవకాశాలు వున్నాయి. ఈ సినిమాతో పాటు ఇంకో పెద్ద సినిమా 'వార్ 2' లో కూడా కియారా కథానాయిక. గతేడాది ఫిబ్రవరి 7 తనతో ప్రేమలో వున్న సహచర నటుడు సిద్దార్థ్ మల్హోత్రా ని వివాహం చేసుకుంది కియారా అద్వానీ. తెలుగులో 'భరత్ అనే నేను' సినిమాతో మహేష్ బాబు పక్కన ఆరంగేట్రం చేసింది. ఆ తరువాత 'వినయ విధేయ రామ' అనే ఇంకో తెలుగు సినిమాలో నటించింది, ఇందులో రామ్ చరణ్ కథానాయకుడు. కియారా కి 'భరత్ అనే నేను' పెద్ద బ్రేక్ ఇచ్చిన సినిమా. తెలుగు సినిమా విడుదల సమయంలోనే 'లస్ట్ స్టోరీస్' అనే ఒక వెబ్ సినిమాలో ఒక బోల్డ్ పాత్రలో నటించి, అందరి దృష్టి ఆకర్షించింది. తెలుగులో పెద్ద విజయం సాధించిన 'అర్జున్ రెడ్డి' సినిమాని హిందీలో తెలుగు దర్శకుడు సందీప్ వంగా 'కబీర్ సింగ్' పేరుతో అర్జున్ కపూర్ కథానాయకుడిగా రీమేక్ చేశారు. అందులో కియారా అద్వానీ కథానాయికగా నటించింది. హిందీలో కూడా ఇది పెద్ద విజయం సాధించింది. హిందీలో తన ప్రియుడు సిద్దార్థ్ మల్హోత్రా పక్కన నటించిన యుద్ధ నేపథ్యంలో వచ్చిన సినిమా 'షేర్ షా'. ఇది నేరుగా అమెజాన్ ప్రైమ్ వీడియో లో విడుదలైంది. ఈ సినిమా అటు విమర్శకుల ప్రశంశలు, ఇటు ప్రేక్షకుల మన్ననలు పొందింది. 2021లో వచ్చిన ఈ సినిమా తరువాత కియారా సినిమాలు అంతగా బాక్స్ ఆఫీస్ దగ్గర ప్రభావం చూపలేదని చెప్పాలి. కియారా ఇప్పుడు 'గేమ్ చేంజర్' సినిమాపై చాలా అసలు పెట్టుకున్నట్టు కనపడుతోంది. ఎందుకంటే ఇప్పుడు ఆమె చేతిలో ఈ ఒక్క తెలుగు సినిమానే వుంది. ఇది హిందీలో కూడా విడుదలవుతుంది అని అనుకుంటున్నారు. ఈ సినిమా విడుదల తరువాత ఆమె 'వార్ 2' షూటింగ్ లో పాల్గొంటారు. ఇందులో ఎన్టీఆర్, హ్రితిక్ రోషన్ లు కథానాయకులు.



# మహేశ్‌తో త్వరలోనే షూటింగ్ ప్రారంభం
## జపాన్ వెళ్లిన సందర్భంలో జక్కన్న వెల్లడి

రాజమౌళి–మహేశ్‌బాబు కాంబినేషన్‌లో రానున్న సినిమాకు సంబంధించి కీలక అప్‌డేట్ వచ్చింది. ఇటీవల జపాన్ వెళ్లిన దర్శకుడు రాజమౌళి స్థానిక మీడియాతో మాట్లాడుతూ మహేశ్ బాబుతో సినిమా చేస్తున్నా. ఆయన మంచి నటుడు. చాలా అందంగా ఉంటారు. మీలో కొందరికి ఆయన గురించి తెలిసే ఉంటుంది. ఈ చిత్రానికి సంబంధించి ప్రీప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది. త్వరలో చిత్రీకరణను ప్రారంభిస్తాం. వేగంగా నిర్మాణం పూర్తి చేసి మహేశ్‌బాబును ఇక్కడికి తీసుకురావాలని భావిస్తున్నా అని వెల్లడించారు. రామ్‌చరణ్, జూనియర్ ఎన్టీఆర్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ఆర్‌ఆర్‌ఆర్'ను దర్శకుడు రాజమౌళి తెరకెక్కించారు. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం రికార్డులు సృష్టించింది. దీనిలోని 'నాటు నాటు' పాట బెస్ట్ ఒరిజనల్ సాంగ్ కేటగిరీలో ఆస్కార్‌ను సొంతం చేసుకుంది. ఈ సినిమా జపాన్‌లో గతేడాది విడుదలైంది. ఇటీవల అక్కడి ప్రేక్షకులతో కలిసి ఈ చిత్రాన్ని వీక్షించేందుకు రాజమౌళి జపాన్ వెళ్లారు. వారి అభిమానాన్ని ప్రశంసిస్తూ ఎక్స్‌లో ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. జపాన్‌వాసులు 'ఆర్‌ఆర్‌ఆర్' చిత్రాన్ని ఎంతగానో ఆదరిస్తున్నారు. అక్కడి ప్రజలు తమకు ఇష్టమైనవారికి 'ఆర్గామి క్రేన్స్'ను బహూకరించడం సంప్రదాయం. ఈ చిత్రాన్ని వీక్షించిన 83 ఏళ్ల వృద్ధురాలు నాకు దానిని ఆప్యాయంగా ఇచ్చారు. అందుకోసం థియేటర్ బయట ఆమె కొన్ని గంటలు ఎదురుచూశారు. వారి అభిమానానికి కృతజ్ఞతలు అని రాజమౌళి పేర్కొన్నారు. దీనికి సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్ అవుతోన్నాయి.

# శివానీ నాగరం మంచి సింగర్



అంబాజీపేట మ్యారేజి బ్యాండు' చిత్రంతో హీరోయిన్‌గా పరిచయం అయిన తెలుగమ్మాయి శివాని నాగరం. సుహాస్ హీరోగా దుశ్యంత్ కటికినేని దర్శకత్వంలో ధీరజ్ మొగిలినేని నిర్మించిన ఈ చిత్రం ఫిబ్రవరి 2న రిలీజై మంచి విజయం దక్కించుకుంది. ఈ సినిమాలో హీరోయిన్ గా నటించిన శివాని తనదైన నటనతో..క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్ తో ఆడియన్స్ మనసులని దోచేసింది. అయితే ఈ అమ్మడికి నటనలోనే కాదు..సింగర్ గా కూడా తన సినిమా ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది. లేటెస్ట్‌గా శివాని నాగరం సింగర్ గా అవతారమెత్తింది. ఆరంభం అనే సినిమాలో శివాని ఓ బ్యూటిఫుల్ లవ్ సాంగ్ పాడింది. 'అమాయకంగా హడావుడేమి లేక..తార చేరుకుందా ఇలా. అయోమయంగా తలాడించులాగ, నేల మారుతుందే ఎలా..కాలానికే కొత్త రంగు పూసే, మాయతార సొంతమేగా, హాయి సంతకాలు చేసేనా..' అంటూ మంచి లవ్ ఫీల్ తో ఓ మంచి కంపోజిషన్ తో సాగుతుందీ ఈ పాట. నిజానికి ఈ పాటకు మాత్రం శివాని నాగరం వాయిస్ స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచిందిని చెప్పొచ్చు. రీసెంట్?గా రిలీజ్ చేసిన ఈ పాట చాలా వినసొంపుగా ఉండటంతో పాటు లిరికల్ వీడియోలో శివాని నాగారం ఇచ్చిన పెర్ఫార్మన్స్ క్యూట్ గా తనవైపు తిప్పుకునేలా ఉంది. ఇక టాలీవుడ్ లో హీరోయిన్స్ గా రాణిస్తూనే..సింగర్స్ గా మారిన వాళ్ళు చాలానే ఉన్నారు. అందులో నిత్యామీనన్, శ్రుతి హాసన్, ఎన్టీఆర్, తమిళ హీరో శింబు, సిద్దార్థ్ సహా ఎంతోమంది అదిరిపోయే పాటలు పాడారు.మరి న్యూ టాలెంటెడ్ శివాని హీరోయిన్ గా..సింగర్ గా ముందు ముందు ఎలా ఆకట్టుకుంటుందో చూడాలి. ఆరంభం సినిమా విషయానికి వస్తే..మోహన్ భగత్, సుప్రిత సత్యనారాయణ్, భూషణ్ కల్యాణ్, రవీంద్ర విజయ్ కీ రోల్స్ ప్లే చేస్తున్న మూవీ ఆరంభం. ఈ సినిమాను ఏవీటీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై అభిషేక్ వీటీ నిర్మిస్తున్నాం

# మంచు లక్ష్మి ఫాంటసీ మూవీ ఆదిపర్వం



మంచు లక్ష్మి ప్రధాన పాత్రలో నటించిన సోషియో ఫాంటసీ మల్టీ లింగ్యుల్ ఫిలిం ఆదిపర్వం చిత్రానికి సంజీవ్ మేగోటి దర్శకుడు. రావుల వెంకటేశ్వర్ రావు సమర్పణలో అన్విక ఆర్ట్స్, ఎ.ఐ ఎంట్టంల్గ÷న్మెంట్స్ సంయుక్త నిర్మాణంలో ఐదు భాషల్లో ఈ సినిమా రూపుదిద్దుకుంది. ఈ చిత్రం 1974 నుంచి 1992 మధ్య జరిగే పీరియాడిక్ డ్రామాగా తెరకెక్కింది. సోమవారం ఐదు భాషల్లో ట్రైలర్ విడుదల చేశారు. తెలంగాణ ఎఫ్.డి.సి ఛైర్మన్ ఎన్. గిరిధర్ చేతుల మీదుగా ఆదిపర్వం తెలుగు ట్రైలర్ విడుదలైంది. జడ్చర్ల ఎమ్మెల్యే జె అనిరుధ్ రెడ్డి తమిళ ట్రైలర్, ప్రముఖ దర్శకులు నీలకంఠ కన్నడ ట్రైలర్, ప్రముఖ రియల్టర్ శిల్పా ప్రతాప్ రెడ్డి మలయాళ ట్రైలర్, చిత్ర సమర్పకులు రావుల వెంకటేశ్వర్ రావు హిందీ ట్రైలర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్న కుమార్, బిల్డర్ కైపా ప్రతాప్ రెడ్డి, నటీనటులు ఢిల్లీ రాజేశ్వరి, సత్య ప్రకాష్, శివ కంఠమనేని, వెంకట్ కిరణ్, జెమినీ సురేష్, ఆదిత్య ఓం, శ్రీజిత ఘోష్, సీనియర్ జర్నలిస్టులు ప్రభు, ఆర్.డి.ఎస్ ప్రకాష్, సినిమాటోగ్రాఫర్ ఎస్.ఎస్. హరీష్, ఎగ్జిక్యూటివ్ నిర్మాత ఘంటా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అతిధులంతా సినిమా ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు. లక్ష్మి మంచు మాట్లాడుతూ.. 'నాకు సంజీవ్ గారు కథ చెప్పినప్పుడు ఇంత పెద్ద సినిమా తక్కువ సమయంలో ఎలా చేస్తారని అనుకున్నా. పోస్టర్ చూస్తుంటే నేను ఇన్ని క్యారెక్టర్లు చేశానా అనిపిస్తుంది. నవ రసాలు, అన్ని రకాల ఎమోషన్స్ ఈ సినిమాలో ఉన్నాయి. అందరికీ ఈ సినిమా నచ్చుతుంది. మా దర్శకుడు చాలా స్వీట్ పర్సన్. మా నిర్మాతలు కోరుకున్న దాని కంటే ఎక్కువ విజయం సాధించాలని కోరుతున్నా' అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓ అభిమాని మంచు లక్ష్మికి పాదాభివందనం చేయగా పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన అభిమానులు మంచు లక్ష్మిని గజమాలతో సత్కరించారు. దర్శకుడు సంజీవ్ మేగోటి మాట్లాడుతూ.. 'మంచు లక్ష్మి గారి ద్వారా మీరు స్టార్ డైరెక్టర్ కాబోతున్నారని 'ఆదిపర్వం' పోస్టర్ చూసి చాలామంది చెప్పారని అది నాకు చాలా సంతోషంగా అనిపించిందని, అవార్డు వచ్చినంత ఆనందం వేసిందన్నారు. ఈ మూవీలో మంచు లక్ష్మి గారి విశ్వరూపం చూస్తామని.. ఆదిత్య ఓం గారిని కొత్త పాత్రలో చూస్తారన్నారు. ఎస్తర్ కీలక పాత్ర చేశారన్నారు. శ్రీజిత ఘోష్ వద్దని 99 మంది చెబితే నేను ఒక్కడినే ఆ అమ్మాయి అయితే బాగుంటుందని చెప్పా అని ఆమె 1000 శాతం న్యాయం చేసిందన్నారు. క్షేత్ర పాలకుడిగా శివ కంఠమనేని, లక్ష్మి మంచుభర్త పాత్రలో జెమిని సురేష్, థియేటర్ ఆర్టిస్ట్ వెంకట్ కిరణ్ చక్కని నటన కనబరిచారన్నారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**